ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 59 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 5 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 59 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 5 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి

- కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ
- కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు





**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.
మంగళవారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్, పంట నష్టపోయిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కేవలం వరి పంటే 11 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం పంట నష్టం అంచనాలను తూతూమంత్రంగా చేపట్టిందని ఆరోపించారు. ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ క్షేత్రస్థాయిలో ఏ అధికారి పర్యటించలేదని 25 జిల్లాల రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు.పంటల బీమాను రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద తప్పు చేశారని, దాని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. బీమా ప్రీమియం చెల్లించకపోవడం ప్రభుత్వ తప్పిదమే కాబట్టి, బకాయిపడ్డ రూ.600 కోట్లను ప్రభుత్వమే చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు కూడా ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు. ఈ 18 నెలల సంకీర్ణ ప్రభుత్వ పాలనలో 16 సార్లు తుపానులు, కరవు వంటి విపత్తులు వచ్చినా రైతులకు అండగా నిలవలేదని మండిపడ్డారు.
“రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు” అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సకాలంలో అందించామని గుర్తుచేశారు. “మేము అధికారంలో ఉన్నప్పుడు 85 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించాం. రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాం. మొత్తం రూ.78,000 కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. కానీ, ఈ ప్రభుత్వం కేవలం బ్యాంకు రుణాలు తీసుకున్న 19 లక్షల మందికి మాత్రమే
బీమా వర్తింపజేసి మిగతా వారిని వదిలేసింది” అని జగన్ వివరించారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించడంలో విఫలమైనందున, నష్టపోయిన రైతులందరికీ బీమా మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహణ
- నాలుగు గంటల్లో సుమారు 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చి సమస్యలు తెలిపిన ప్రజలు
- వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ పలువురి ఆవేదన
- ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి పలు విజ్ఞప్తులు
- అందరికీ అండగా ఉంటానని హామీ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను

వివరాలు 2లో..

## భారత్ తదుపరి సూపర్ పవర్

ఫిన్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు



- భారత్‌పై ప్రశంసలు కురిపించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు
- అమెరికా, చైనాలతో పాటు భారత్ కూడా సూపర్ పవర్ అవుతుందని ధీమా
- భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

పవన్ కల్యాణ్ కీలక ప్రకటన



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

వివరాలు 2లో..



## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- లాలూ-రబ్రీ దేవిల పాలన ‘జంగిల్ రాజ్’ అంటూ అమిత్ షా తీవ్ర విమర్శ
- కొడుకులను ప్రధాని, సీఎం చేయాలని సోనియా, లాలూ చూస్తున్నారని ఎద్దేవా
- ఎన్డీఏ అధికారంలోకి వస్తే మూతపడిన చక్కెర మిల్లులు తెరిపిస్తామని హామీ
- జీవికా దీదీలకు అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని భరోసా
- బీహార్‌లో శాంతిభద్రతలను ఎన్డీఏనే కాపాడిందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**బీహార్‌లో మళ్లీ ‘జంగిల్ రాజ్’ (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

- కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య గొడవ
- కేఈ ప్రభాకర్ కుమార్తెకు నందీశ్వర్ గౌడ్ కుమారుడితో 14 ఏళ్ల క్రితం పెళ్లి
- విభేదాలు రావడంతో వేర్వేరుగా ఉంటున్న భార్యాభర్తలు
- ఒక ఫ్లాట్ విషయంలో ప్రభాకర్, అల్లుడు అభిషేక్ గౌడ్ మధ్య గొడవ

వివరాలు 2లో..



## టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి వివాదంపై టీడీపీ క్రమశిక్షణ కమిటీ విచారణ
- కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి
- త్వరలోనే కమిటీ ముందుకు రానున్న ఎంపీ కేశినేని చిన్ని
- టికెట్ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారంటూ కొలికపూడి ఆరోపణలు
- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కేశినేని చిన్ని
- అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య చెలరేగిన వివాదం క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ విచారణకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై,

వివరాలు 2లో..

## అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

- రైతుల పేరుతో వైసీపీ డ్రామాలు చేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- అవినాశ్ రెడ్డికి రైతులపై ఆకస్మిక ప్రేమ ఎందుకని నిలదీత
- ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- వైసీపీ హయాంలో ఉల్లి రైతులకు దక్కింది కేవలం రూ.75 లక్షలేనని అచ్చెన్న విమర్శ
- గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు అవినాశ్ రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్న
- చంద్రబాబును విమర్శించే అర్హత అవినాశ్ రెడ్డికి లేదని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**రైతుల పేరు చెప్పి వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని, రాజకీ య లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర వ్యవసా య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీవ్రంగా

వివరాలు 2లో..

## డ్రగ్స్ దందాలో డాక్టర్.. ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు



- సోదాల్లో రూ.3 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత
- ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పిస్తున్న ముఠా
- డాక్టర్ నివాసం అడ్డాగా మార్చుకుని అమ్మకాలు

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ లోని ముషీరాబాద్ లో ఓ డాక్టర్ డ్రగ్స్ దందా బయటపడింది. ఆయన నివాసంలో లక్షల విలువ చేసే డ్రగ్స్ దొరికాయని ఎక్సైజ్

వివరాలు 2లో..

# భారత్ తదుపరి సూపర్ పవర్

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతోన్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%)లో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో భారత్ వంటి దేశాల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్టబ్ అభిప్రాయపడ్డారు.
భద్రతా మండలిని సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గతంలో రెండుసార్లు ఐరాస జనరల్ అసెంబ్లీలో తాను ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. మండలిలో సభ్య దేశాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసియా నుంచి ఇద్దరు, ఆఫ్రికా నుంచి ఇద్దరు, లాటిన్ అమెరికా నుంచి ఒక సభ్య దేశానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన తన ప్రతిపాదనను వివరించారు. ప్రస్తుత భద్రతా మండలి నిర్మాణం సమకాలీన వాస్తవాలకు అద్దం పట్టడం లేదని ఆయన అన్నారు. "భారత్ వంటి దేశాలకు శాశ్వత సభ్యత్వం లేకపోతే, ఆ సంస్థ మరింత బలహీనపడుతుంది" అని అలెగ్జాండర్ స్టబ్ స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

### పవన్ ఏఐ ఐడియా.. చంద్రబాబును మించిపోయిన డిప్యూటీ సీఎం!

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును అనుసరిస్తూ ఆయనను మించిపోయేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తనదైన ముద్రవేస్తున్నారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చంద్రబాబు నుంచి పాలన మెలకువలు తెలుసుకునేందుకు గతంలో ఎక్కువ సమయం కేటాయించిన పవన్.. ఇప్పుడు పాలనలో సరికొత్త ప్రయోగాలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువగా వాడే టెక్నాలజీని పవన్ కూడా తన శాఖల్లో సమర్థంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి ఏఐ టెక్నాలజీ వాడాలని పవన్ నిర్ణయించడం, ఆ నిర్ణయంతో దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యకు సులువైన మార్గం కనుగొన్నట్లు అయిందని అంటున్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న పవన్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతోపాటు అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్వతహాగా పర్యావరణ ప్రేమికుడు అయిన పవన్ అటవీ సంరక్షణకు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇదే సమయంలో అడవులు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ప్రాణసంకటంగా మారిన అడవి ఏనుగుల సమస్యకు పవన్ సరికొత్త పరిష్కారం కనుగొన్నారు. చిత్తూరుతోపాటు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో గజరాజుల సమస్య కొన్నేళ్లుగా వేధిస్తోంది. సమీప అడవుల నుంచి గ్రామాల్లోకి వస్తున్న ఏనుగులు.. ప్రజల ప్రాణాలను హరించడంతోపాటు వందల ఎకరాల్లో పంటలను నాశనం చేస్తున్నాయి. గుంపులుగా గ్రామాల మీద దాడి చేస్తున్న ఏనుగులను నియంత్రించడం ప్రభుత్వాలకు సవాల్ గా మారింది. ఈ పరిస్థితుల్లో సంబంధిత మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్.. ఎవరూ చేయని విధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి 4 శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. ఇవి ఏనుగుల గుంపు గ్రామాల మీద దాడికి దిగితే వాటిని తిరిగి అడవుల్లో పంపేందుకు ఉపయోగపడుతున్నాయి. అయితే విస్తారమైన అటవీ ప్రాంతం ఉండగా, నాలుగు ఏనుగులను అటు ఇటు తిప్పడం ఇబ్బందికరంగా మారింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు స్మార్ట్‌గా ఆలోచించిన పవన్.. ఏఐ టెక్నాలజీతో ఏనుగులను నియంత్రించే విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏనుగులు గ్రామాల సమీపానికి వస్తే గన్ షాట్ శబ్దాలు చేయడం ద్వారా అవి వెనక్కి తగ్గుతున్నాయి. సోలార్ ప్యానెళ్ల ఆధారంగా పనిచేస్తున్న ఈ ఏఐ టెక్నాలజీ అద్భుతంగా పనిచేస్తోందని ఓ వీడియో ద్వారా వెల్లడైంది. ఓ ఏనుగు పంట పొలాల్లోకి దిగితే, దాని రాకను పసిగట్టిన ఏఐ కెమెరా తుపాకీ శబ్దాలను చేస్తుంది. పేలుడు శబ్దం విన్న ఏనుగు పారిపోతున్నట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వినూత్న ఆలోచన అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదే సమయంలో గ్రామస్థులు కూడా ఏనుగులు తరిమేందుకు ఈ పద్ధతి బాగుందని అభినందిస్తున్నారు. దీంతో ఈ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని పవన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు సైతం అడిగి తెలుసుకుంటున్నాయి. అడవి ఏనుగులతో ఏపీతోపాటు ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కీ) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

### ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

హైదరాబాద్ నగరంలోని మణికొండ పంచవటి కాలనీలో కాల్పుల కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య ఈ వివాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. కేఈ ప్రభాకర్ కుమార్తెకు, నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్ గౌడ్‌కు వివాహం జరిగింది. కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతుండటంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తెకు కట్నంగా ఇచ్చిన ఫ్లాట్‌ను ఖాళీ చేయాలని అల్లుడు అభిషేక్ గౌడ్?పై కేఈ ప్రభాకర్ ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో అభిషేక్ గౌడ్ తన వద్ద ఉన్న తుపాకీతో ప్రభాకర్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. గత కొంతకాలంగా వీరి మధ్య వివాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తనను అభిషేక్ గౌడ్ బెదిరిస్తున్నాడని అక్టోబర్ 25నే రాయదుర్గం పోలీసులకు కేఈ ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. దీంతో అభిషేక్ గౌడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం.
ఈ ఘటనపై రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, ఏపీకి చెందిన నాయకుడి కుమార్తె, తెలంగాణకు చెందిన నాయకుడి కుమారుడి మధ్య వివాదం తలెత్తిందని, వారికి 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వ్యక్తిగత కారణాల వల్ల ఒక సంవత్సరం నుంచి వేర్వేరుగా జీవిస్తున్నారని తెలిపారు. గత నెల 25న పంచవటి కాలనీలోని ఆస్తి విషయంలో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి
బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులు**

గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

**ఉద్యోగ, కార్మిక సంఘాల వినతులు**

రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ (మేల్) పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

**స్థానిక సమస్యలపైనా వెల్లువెత్తిన విజ్ఞప్తులు**

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవించారు. విజయవాడ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిమెళ్ల అనిల్ కుమార్ ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు సీఎం సహాయ నిధి ద్వారా వైద్యసాయం అందించాలని చిత్తూరుకు చెందిన ప్రకాశ్ బాబు కోరారు. వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

## టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- మొదటి పేజి తరువాయి
సుమారు నాలుగు గంటల పాటు కమిటీ సభ్యులకు తన వాదనను లిఖితపూర్వకంగా వివరించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని చిన్ని కూడా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు.

**వివాదానికి దారితీసిన ఆరోపణలు**

గత ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తన నుంచి కేశినేని చిన్ని రూ.5 కోట్లు డిమాండ్ చేసి తీసుకున్నారంటూ కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా ఆయన తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులు పార్టీలో పెద్ద దుమారం రేపాయి.

**ఘాటుగా స్పందించిన కేశినేని చిన్ని**

కొలికపూడి ఆరోపణలపై ఎంపీ కేశినేని చిన్ని తీవ్రంగా స్పందించారు. తనపై ఎవరు పడితే వారు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరని, తన క్యారెక్టర్ వేరని ఘాటుగా సమాధానమిచ్చారు. "పొద్దున్నే దేవినేని అవినాష్‌లా, మధ్యాహ్నం పేర్ని నానిలా, సాయంత్రం కేశినేని నానిలా ఉండే వ్యక్తిని కాదు," అంటూ వ్యాఖ్యానించారు. 12 నెలల పాటు తనను దేవుడని పొగిడిన కొలికపూడి, ఇప్పుడు దెయ్యం అని ఎందుకు అంటున్నారో ఆయనే చెప్పాలని ఎద్దేవా చేశారు. ఆయన అపరిపక్వతతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.

**రంగంలోకి అధిష్ఠానం**

ఇద్దరు కీలక నేతలు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ఐక్యతకు భంగం కలిగిస్తుందని భావించిన టీడీపీ అధినేత చంద్రబాబు, ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతోనే పల్లా శ్రీనివాసరావు, కొనకళ్ల నారాయణరావు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, పంచుమర్తి అనురాధ వంటి సీనియర్ నేతలతో కూడిన క్రమశిక్షణ కమిటీ విచారణ ప్రారంభించింది. కమిటీ తన నివేదికను త్వరలోనే చంద్రబాబుకు సమర్పించనుంది. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించేది లేదని స్పష్టం చేస్తున్న అధినాయకత్వం, ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## డ్రగ్స్ దందాలో డాక్టర్.. ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు

- మొదటి పేజి తరువాయి
అధికారులు తెలిపారు. ఈ డాక్టర్ నివాసాన్ని ఓ ముఠా ఉపయోగించుకుంటోందని, డ్రగ్స్ దాచేందుకు, అమ్మకాలకు ఆయన నివాసాన్ని కేంద్రంగా వాడుకుంటోందని చెప్పారు. వివరాల్లోకి వెళితే.. ముషీరాబాద్ లోని ఓ ఇంట్లో డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జాన్ పాల్ అనే వైద్యుడు అందులో అద్దెకు ఉంటున్నాడని గుర్తించారు.
సోదాల్లో రూ.3 లక్షల విలువ చేసే ఓజీకుష్, ఎండీఎంఏ, కొకైన్, హాష్‌ఆయిల్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో జాన్‌పాల్ ను అదుపులోకి తీసుకుని విచారించగా.. ప్రమోద్, సందీప్,
శరత్ ఓ ముఠాగా ఏర్పడి డ్రగ్స్ దందా చేస్తున్నారని బయటపడిందని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి గుట్టుగా అమ్ముతున్నారని, ఇందుకు జాన్ పాల్ సహకరిస్తున్నాడని పేర్కొన్నారు. డ్రగ్స్ ను అమ్మినందుకు జాన్ పాల్ కు కొంత ఉచితంగా ఇస్తున్నారని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- మొదటి పేజి తరువాయి
మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. 1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ-రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.
సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రత విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఆర్టికల్ 370 రద్దు కూడా అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కొందరు నేర చరితులను వెనకేసుకొస్తున్నాయని, అలాంటి శక్తులను ఓటర్లు తిరస్కరించాలని కోరారు. 'జీవికా దీదీ'ల (మహిళా స్వయం సహాయక బృందాలు) విషయంలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు ప్రభుత్వానికి ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రతి జీవికా దీదీకి అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని ప్రకటించారు.
సిక్తా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థి సమృధ్ వర్మకు మద్దతుగా అమిత్ షా ఈ ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రంతో తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనుండగా, నవంబర్ 6న పోలింగ్ జరగనుంది.

## అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

- మొదటి పేజి తరువాయి
విమర్శించారు. కడప జిల్లాలో రైతుల సమస్యలు పట్టించుకోని వైఎస్ అవినాశ్ రెడ్డికి ఇప్పుడు రైతులపై ఆకస్మికంగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతులను ఆదుకునేందుకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.104.57 కోట్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పడిన ఇబ్బందులను అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. "2020లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉల్లి ధరలు పడిపోతే క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, వారికి ఇచ్చింది కేవలం రూ.75 లక్షలు మాత్రమే. ఈ విషయం అవినాశ్ రెడ్డి గుర్తుంచుకోవాలి" అని ఆయన అన్నారు. అంతకుముందు టీడీపీ హయాంలో ఉల్లి ధరలు తగ్గినప్పుడు, క్వింటాకు రూ.1200 వెచ్చించి కర్నూలు మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా రూ.17.22 కోట్ల విలువైన పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. "గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు మీ కంటికి కనిపించలేదా? ఎన్నికలు, విపత్తులు వచ్చినప్పుడే వైసీపీ నేతలకు రైతులు గుర్తుకొస్తారా? ఐదేళ్లపాటు అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?" అని అచ్చెన్నాయుడు ఘాటుగా ప్రశ్నించారు. రైతుల నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో ఉండటానికి గత ప్రభుత్వ గందరగోళ విధానాలే కారణమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత అవినాశ్ రెడ్డికి లేదని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

# సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

## – జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 04**

ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరిస్తూ పిజిఆర్ఎస్ లో వచ్చే ఆర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి, రాజాబాబు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, డ్వామా, డి ఆర్ డి ఏ, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. తొలుత పిజిఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో సుమారు 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తుంటాయని, సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోపు వచ్చిన ఆర్జీల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా.. లేదా అన్న విషయాన్ని అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ శాఖలకు సంబంధించి నష్టం వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా లో చేపట్టిన ఈ పంట ప్రక్రియను కూడా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, పురపాలక శాఖల కు సంబంధించి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టర్స్ తదితర వివరాలను, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వర్ణ పంచాయతీల్లో భాగంగా గ్రామ పంచాయతీ నిర్వహించే ప్రతి ఆర్థిక లావాదేవీలు డిజిటల్ లావాదేవీల రూపంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలు ఈ సదుపాయాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలు ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బంది పడరాదని, అందుకనుగుణంగా సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు పక్కాగా అమలు కావాలని జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల సంభవించిన తుఫాన్ నేపథ్యంలో, వర్షా కాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, గ్రామ స్థాయిలో సీజనల్ వ్యాధులుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వైద్యాదికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్ ప్రకాశం

# అవినీతికి,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ..!

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

## వైసిపి మండల కన్వీనర్ దోమకాల సవాల్..!



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 4**

పుల్లల చెరువు మండలంలో అభివృద్ధి, అవినీతి అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందో, మీ ప్రభుత్వంలో జరిగిందో బహిరంగంగా తేల్చుకుందామా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ప్రతిపక్ష పార్టీకి సవాల్ విసిరారు.అవినీతికి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ టీడీపీదే అని ఆయన మండి పడ్డారు.మంగళవారం పుల్లల చెరువు వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ మీ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ప్రజలకు చేసిన మేలేమీ లేదని ఆయన ఆరోపించారు. మీ నాయకుడు చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు.సర్పంచ్ ల ప్రమేయం లేకుండా, బెదిరించి 15వ ఆర్థిక సంవత్సర నిధులను దోచుకు తింటున్నది మీ నాయకులు కాదా అని ఆయన నిలదీశారు. మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఆయన మాట్లాడుతూ, పక్కజిల్లాలో టన్ను ఇసుక 700 నుంచి 800లకు అందిస్తుంటే, మన మండలంలో దాదాపు 1300 వసూలుకు పాల్పడుతూ ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాక, ప్రతి పనికి వాటాలు తీసుకునేది మీ నాయకుడు ఎరిక్షన్ బాబు కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.ప్రజారోగ్యంపై అధికార పార్టీ నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. బెల్ట్ షాపుల పేరిట వ్యాపారం చేస్తూ ప్రజలకు కల్తీ మద్యం సరఫరా చేస్తూ వారి ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని దోమకాల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మా ఎమ్మెల్యే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంటే, ఆయన్ను ఎదుర్కొనే ధైర్యం మీకు, మీ నాయకుడుకి లేక నిరాధార ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని దోమకాల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో మా నాయకుడు చంద్రబాబు ప్రభుత్వం చేసే అరాచకాలను, దోపిడీని ఎక్కడ ఎత్తి చూపుతాడనే భయంతోనే ఆయన్ను అసెంబ్లీకి రానివ్వడం లేదని ఆయన ఆరోపించారు. మా నాయకుడు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే విమర్శలు చేస్తున్నారని పేర్కొంటూ, ఇంకోసారి తమ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.మండల కేంద్రంలో వైఎస్సార్ సెంటర్ నుండి కమ్మవారి పల్లె వరకు సిమెంట్ రోడ్లు వేశామని గుర్తు చేశారు. దీనికి విరుద్ధంగా, ప్రతిపక్ష పార్టీ రెండు పర్యాయాలు అధికారం చేపట్టినా కనీసం రోడ్డుకి ఇరు ప్రక్కల సైడ్ కాలువలు కూడా నిర్మించలేని దుస్థితి మీదికాదని ఎద్దేవా చేశారు.టీడీపీ బలపరిచిన వారిని మండల కేంద్రంలో వరుసగా రెండుసార్లు సర్పంచ్లుగా గెలిపించినా ప్రజలకు ఏమీ ఒరగబెట్టలేదన్నారు. గ్రామానికి వచ్చిన నిధులను మీ జేబులు నింపుకోవటం తప్ప గ్రామంలో గుర్తుండే ఒక్క పనినైనా చేశారా అని ప్రశ్నించారు. పుల్లల చెరువు నుండి ముటుకుల, శతకోడు వరకు రోడ్లు వేసిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొర్లకుంట జానకి రఘు,వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు కంచర్ల దినేష్, టౌన్ అధ్యక్షుడు ఖాసీం వలి,వైసీపీ మండల మహిళ అధ్యక్షురాలు వేముల రవణమ్మ (షర్మిల), చరణ్ రెడ్డి, నాసర్ రెడ్డీ, కంచర్ల కొండలు,గంగరాజు, కాశయ్య , ప్రసాద్, ఆనందరావు, చిన్ని, శ్రీను పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

### డివిజన్ స్థాయి అండర్-14 మరియు అండర్-17 బాల బాలికల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

### తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి పేద విద్యార్థి చదువుకునే అవకాశం

### క్రీడాకారుల కోసం సొంత నిధులతో భోజన సదుపాయాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే









**కందుకూరు పెన్ పవర్,నవంబర్ 4:**

గ్రామ స్థాయిలోని క్రీడాకారులలో ప్రతిభను గుర్తించి వారిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర హైస్కూల్ గ్రౌండులో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో, ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమన్వయంతో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి అండర్%--%14 మరియు అండర్%--%17 బాల బాలికల క్రీడా పోటీలను మంగళవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు.ఎమ్మెల్యే ముందుగా క్రీడల్లో పాల్గొనటానికి ఐదు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈరోజు ఇక్కడ జరిగిన క్రీడలలో సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి స్కూల్లో చదువుకునే విద్యార్థులలో క్రీడల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా, క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ, క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, వసతులు కల్పించడంలో సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలియజేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడలేని స్థితిలో ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న సంస్కరణల వలన విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనాన్ని అందించడం, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని , కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని లక్ష్యంగా పెట్టుకొని 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి చదువుకునే విద్యార్థికి వారి తల్లుల ఖాతాలో 15,000 రూపాయలను జమ చేసిందని గుర్తు చేశారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్కూల్ కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడమే కాకుండా, వారి భవిష్యత్తు బలపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడా పోటీలు ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కాలేజీ విద్యార్థులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, ప్రజలు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.క్రీడ పోటీలకు విచ్చేసిన క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే స్వయంగా సొంత నిధులతో భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డివిజన్ స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడాకారులు అధ్యక్షులు యు సుబ్రమణ్యం, ఎంఈఓ లు సుబ్బారెడ్డి, శర్మ, గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు టి. సుబ్బారావు, పిడికిటి వెంకటేశ్వర్లు, బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్ టీచర్లు, క్రీడాకారుల తల్లిదండ్రులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత్ పథకం పై డిల్లీలో ఎం.పి మాగుంట సమీక్ష





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 04**

ఢిల్లీలోని పార్లమెంటు అనుబంధ భవనం మెయిన్ కమిటీ రూము బి-పి.హెచ్.ఏ. లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2025-26) చైర్మన్ , ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కమిటీ సభ్యులతో కలసి మంగళవారం సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పట్టణ ప్రాంతాలలో త్రాగు నీరు విషయానికి సంబంధించి పునరుద్ధరణ, పట్టణ పరివర్తనపై (అమృత్ పథకం), గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సమీక్ష నిర్వహిందారు. ఈ సమావేశంలో ప్రతినిధులు చేసిన సూచనలను కోరిన అంశాలను సంబంధిత శాఖలకు సిఫార్సు చేసి, వాటిని అమలయ్యేటట్లుగా చూస్తానని మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

## పొదిలిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన వసంత లక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 4**

పొదిలిలో మంగళవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి నగదు చెక్కులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి పంపిణీ చేశారు. స్థానిక సబ్ స్టేషన్ రోడ్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన సన్ షైన్ విద్యార్థులు





**పొది లి, పెన్ పవర్, నవంబర్ 4**

పొదిలి లో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో స్థానిక సన్ షైన్ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. మంగళవారం నాడు జరిగిన ఈ పోటీల్లో సన్ షైన్ స్కూల్ కు చెందిన విద్యార్థులు కే హిమ మౌళి, సిహెచ్, శ్రుంజాయ్, కళ్ళం మహీంద్రా రెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. అలాగే జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సంపాదించారు. టాలెంట్ టెస్ట్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్ షైన్ పాఠశాల డైరెక్టర్లు సూ రా వెంకటేశ్వరరెడ్డి, సూరా పద్మ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## రేగుమానిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 4**

కొనకనమిట్ల మండలంలోని రేగుమానిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కంది పంటలో వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉందని,కందిపంటను రక్షించడానికి బ్లైటాక్స్ మందును లీటర్ నీటికి 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేస్తే వేరు కుళ్ళు సమస్యను నివారించవచ్చని రైతులకు సూచించారు.అలాగే మినుము,అలసంద పంటలలో ఎకరానికి 13:0:45 ఎరువును కిలో చొప్పున,చీలామిన్ మరియు ఐరన్ 100 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.అదనంగా తెల్ల దోమల నివారణకు డయమెథోయేట్ (250 గ్రాములు),తామర పురుగు నివారణకు థయోమెక్సిమి (80 గ్రాములు),ఆకుమచ్చ తెగులుకు హైక్సా కొనాజో (400 గ్రాములు) పిచికారీ చేయడం ద్వారా చీడపీడల నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు.అనంతరం రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ శాఖ సిబ్బందికి మంత్రా డివైస్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# అందరి విశ్వాసాలను గౌరవించేది హిందుత్వమే. భారతదేశంలో పుట్టినందుకు గర్వించాలి...









### *ఆధ్యాత్మిక చింతనతో ఉత్తమమైన జీవనం లభిస్తుంది. సంఘటిత శక్తితో హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి. అభయహిందూసేన వ్యవస్థాపకులు శ్రీ మాన్ రాధామనోహర్ దాస్.*

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

భారతదేశంలో హిందువుల జీవన విధానం ప్రపంచంలోనే అత్యున్నతమైన జీవన విధానమని అభయ హిందూ సేన వ్యవస్థాపకులు శ్రీ మాన్ రాధామనోహర్ దాస్ అన్నారు. సోమవారం రాత్రి గిద్దలూరు పట్టణంలో జరిగిన కోటి దీపోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో పుట్టినందుకు మనం గర్వించాలని , శ్రీరాముడు,శ్రీ కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి, ఈశ్వరుడు, హనుమంతుడు, స్వామి అయ్యప్ప తమకు ఇష్టమొచ్చిన దైవాన్ని పూజించుకునే స్వేచ్ఛ హిందూ ధర్మంలోనే ఉందని, ఒకరి విశ్వాసాలను ఒకరు గౌరవించుకుంటారని పేర్కొన్నారు . హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ మతాలు హిందువులను ప్రలోభాలకు గురిచేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో మతమార్పిడులను ప్రోత్సాహించే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నించడం, వారికి ఆర్థికంగా ప్రోత్సాహమివ్వడాన్ని తీవ్ర విమర్శించారు. హిందూ ధర్మం లోని ఉన్నత విలువలు, ఆచార వ్యవహారాలు పాటించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. మనిషిగా పుట్టడం పూర్వజన్మ సుకృతమని, భారతదేశంలో పుట్టినందుకు గర్వించాలని అన్నారు. ధర్మానికి హాని కలుగుతుంటే చూస్తూ ఊరుకోవడం క్షాత్రమనిపించుకోదన్నారు. సంఘటితంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సైనికులను గౌరవించడం, రైతాంగానికి సహకరించడం, అనాథలకు, వృద్దులకు సేవ చేయడం, గోసంరక్షణ, దేవాలయాలకు వెళ్ళడం వంటి అలవాటు చేసుకోవడం ద్వారా సమాజం వికసిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించడం, ధర్మాన్ని ఆచరించడం లక్ష్యంగా మార్చుకోవాలని హితవుపలికారు. కార్తీక మాసంలో కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మోక్షం లభిస్తుందన్నారు . కష్టపడి గడించిన సంపాదనలో ధర్మం కోసం వెచ్చించడం అభినందనీయమని నిర్వాహకులు పి.బాలకృష్ణారెడ్డిని,వారి కుటుంబ సభ్యులను, మిత్రులను అభినందించారు. కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామి పడిపూజ కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ఎం.అశోక్ రెడ్డి సోదరుడు ఎం.కృష్ణకిషోర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు , తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, దేవాలయాల కమిటీ చేరెడ్డి ఎర్రారెడ్డి సూరే కృష్ణా రావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నేత్రపురి శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీలు ప్లేట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ

### దాతలకు సన్మానం చేసిన పాఠశాల బృందం.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04:**

మండలంలోని తెట్టు గ్రామంలో ఉన్న హైస్కూల్లో విద్యార్థులకు గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి 25 స్టీల్ ప్లేట్లు మరియు రెండు స్టీల్ జగ్గులు అందించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ప్లేట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెట్టు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిట్యాల చిన్నయ్య కోరికమేరకు అమరా మాల్యాద్రి సహృదయంతో స్పందించి ఈ మంచి కార్యక్రమానికి సహకరించారు. అదేవిధంగా సనాతన ఫౌండేషన్, విజయవాడ వారి సహకారంతో నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ మరియు ఎయిర్టెల్ చిన్నా లు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న సుమారుగా 80 విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు ఎయిర్టెల్ చిన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనాన్ని అలాగే ఉచితంగా పుస్తకాలను, స్కూల్ యూనిఫామ్ ను మరియు తల్లికి వందనం పథకం ద్వారా ఇతర అవసరాల కోసం రూ 14000/- సహాయం చేస్తుందని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ప్రయోజకులై జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, అధ్యాపకులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి కి, నేత్రపురి శ్రీరామ సేవకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, ఎయిర్టెల్ చిన్నాలకు పూలమాలలు వేసి, శాలువులతో సత్కరించారు. తదుపరి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అధ్యాప బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలు పరిశీలన

### ఏవో షేక్ .మహమ్మద్





**పెన్ పవర్ ,కంభం నవంబర్ 4**

తుఫాన్ అనంతరం వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ పరిశీలించారు. కంభం మండలంలోని ఎల్ కోట లింగోజి పల్లె లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరి పొలాలను పరిశీలించి వరి పొట్ట దశ లో ఉంది కావున ఎకరానికి 30 కె జీల యూరియా,15 కేజీల పొటాష్ ఎరువులను వేయాలని రైతులకు సూచించారు. వర్షాలు తగ్గినవి కావున మెడవిరుపు, మానిపండు తెగులు ఆశించకుండా కార్బెండిజం 200 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలనీ తెలిపారు. అనంతరం రైతులకు సబ్సిడీ శనగ విత్తనములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు పాల్గొన్నారు.

# ముక్తి పథం భాగవతం

### భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు.. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 04**

భాగవతాన్ని నియమ నిష్ఠలతో పారాయణ చేయడంతోపాటు భాగవత కథలను విన్నా చదివినా అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని పాపాలు నశిస్తాయని, మోక్షం కూడా ప్రాప్తిస్తుందని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల అల్లుతిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని భాగవతం.. భక్తి అనే అంశం పై ప్రసంగించారు. వేదవ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన భాగవత పురాణాన్ని సహజ కవిగా పేరొందిన పోతన తెలుగులో రచించి శాశ్వత కీర్తిని సాధించుకున్నాడని పేర్కొన్నారు. భక్తి జ్ఞాన వైరాగ్య తత్వ మోక్షమనే అయిదింటి సమాహారమే భాగవతమని వెల్లడించారు. ప్రహ్లాద చరిత్ర వామన చరిత్ర గజేంద్రమోక్షం వంటి ప్రసిద్ధ గాథలను శాస్త్రి వివరించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామ కృష్ణ..విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, మల్లీశ్వర స్వామి, ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి, జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శివ సహస్రనామ పారాయణ.. విష్ణు సహస్ర





నామ పారాయణ, భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా బుధ వారం సాయంత్రం ఏడు గంటలకు ఆరోగ్య రక్ష- కార్తీకం అనే అంశంపై ఎం వి ఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 గ్రామీణ సర్వేను వేగవంతం చేయాలి

## అర్హులైన లబ్ధిదారులను సెంట్రల్ యాప్ లో నమోదు చేయించాలి -గిద్దలూరు హౌసింగ్ డిఇ షేక్ ఖదీర్ భాష





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 గ్రామీణ సర్వేను వేగవంతంగా చేయాలని, అర్హులైన లబ్ధిదారుల వివరాలను సెంట్రల్ యాప్ లో నమోదు చేయించాలని గిద్దలూరు హౌసింగ్ డిఈ షేక్ ఖదీర్ భాష సర్వేర్లుగా నియమించబడిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కోరారు. గిద్దలూరు హౌసింగ్ డిఈ ఖదీర్ భాష మంగళవారం కొమరోలు వచ్చిన సందర్భంగా కొమరోలు లోని మండల హౌసింగ్ కార్యాలయాన్ని సందర్శించి , రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి తో పక్క గృహాల నిర్మాణాల పురోగతి ,లబ్ధిదారులకు అందిస్తున్న సహాయం ,తదితర వాటి గురించి చర్చించారు. అనంతరం డి ఈ ఖదీర్ భాష ఈ కృష్ణారెడ్డి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో సానికొమ్ము సత్యం తో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 సర్వే, మండలంలో అమలు జరుగుతున్న పక్కా గృహాల నిర్మాణాలు, వాటి పురోగతి, ఇల్లు లేని అర్హతగల లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేయవలసిన సర్వేలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తాము కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు సలహాలు ఇస్తామని, అందరం సమన్వయంగా, సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుందామని ఎంపీడీవో సత్యం తెలిపారు. అనంతరం గిద్దలూరు హౌసింగ్ డిఈ ఖదీర్ భాష మండల హౌసింగ్ కార్యాలయంలో పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఇల్లు లేని అర్హత గల లబ్ధిదారు లందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నదే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆశయమని, అందుకు అనుగుణంగా తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని అర్హత గల లబ్ధి దారులు పక్కా ఇంటి మంజూరుకు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, ఇంటి స్థల పత్రాలు ,ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు గ్రామాలలో సర్వేలు నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ,కొమరోలు హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డిని సంప్రదించాలని కోరారు .ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సర్వేర్లుగా నియమించారని ఆయన చెప్పారు, వారు అర్హుల లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను సెంట్రల్ యాప్ లో నమోదు చేయాలన్నారు .అంతేకాక అర్హులైన లబ్ధిదారుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సర్వేలు పక్కా గృహాల నిర్మాణాల పురోగతి, లబ్ధిదారులకు చేయవలసిన సూచనలు సలహాలు ,వారికి అందించవలసిన ప్రభుత్వ సహాయం ,,ప్రభుత్వ ఆశయాలు, వాటికి అనుగుణంగా చేపట్టవలసిన లక్ష్యసాధన తదితర అంశాలన్నీ ఎంపీడీవో సానికొమ్ము సత్యంతో కూలంకషంగా చర్చించామని ,ఎంపీడీవో సహాయ సహకారాలతో లక్ష్యసాధనకు కృషి చేస్తున్నట్లుగా ఖదీర్ భాష తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు హౌసింగ్ ఏఈ జి కృష్ణారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనలో కార్తీక పౌర్ణమి ఏర్పాట్లు పరిశీలించిన దేవాదాయ శాఖ ఏసీ పానకాలరావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పవిత్ర శైవ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరగనున్న ఉత్సవాల ఏర్పాట్లను ఒంగోలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏసి పానకాలరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆలయ పరిసరాలను, భక్తుల రాకపోకల మార్గాలను, పార్కింగ్ స్థలాలను, జలపాతం పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. భక్తుల సౌకర్యార్థం నీటి, విద్యుత్, శానిటేషన్, రక్షణ సిబ్బంది వంటి ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని తెలిపారు. తరువాత ఏసీ పానకాలరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, కాలభైరవ స్వామిని, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు, ఎస్సై వెంకటేశ్వర నాయక్, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి ఉన్నారు.

# గుడ్లూరు హైస్కూలులో చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రథమ స్థానంలో బసిరెడ్డిపాలెం హైస్కూలు.

ద్వితీయ స్థానంలో అభ్యుదయ.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04:**

గుడ్లూరు మండల్ లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడ్లూరు నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.రాం మోహన్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు టీ.వి.వి కృష్ణ కుమార్, మండల కమిటీ సభ్యులు ఎన్.భరద్వాజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వివిధ పాఠశాల విద్యార్థులు ఈ మండలస్థాయి చెకుముకి పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బిహరిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు టీ.వసంతరావు, బత్తుల వెంకటేశ్వర్లు, వల్లెపు మురళి మరియు వివిధ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. గుడ్లూరు మండలం నందు జరిగిన మండల లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బసిరెడ్డిపాలెం విద్యార్థులు ఎం.ప్రేమ్ కుమార్, వై.మౌనిష్, ఎన్.హాసిని లు నిలువుగా, ద్వితీయ స్థానంలో అభ్యుదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.శేఖర్ నాయుడు, జీ.నిఖిల, ఎన్.సంయుక్తలు విజేతలుగా నిలవడం జరిగినదన్నారు . వీరికి మండల విద్యాశాఖ అధికారి బీ.హరిరామ్ ద్వారా బహుమతులు అందజేశారు. తదనంతరం మండల కమిటీ సభ్యులు అందరూ కలిసి జనవిజ్ఞాన వేదిక గుడ్లూరు మండల నూతనశాఖ ను ఏర్పాటు చేసుకున్నారు.

# నేడు 3 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**



కొమరోలు మండలంలోని మల్లారెడ్డి పల్లె ,ఎర్రపల్లె, బ్రాహ్మణపల్లి గ్రామాలకు ఈనెల 5వ తేదీ బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేనున్నట్లు కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కొనసాగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటులో భాగంగా ఈనెల 5వ తేదీ బుధవారం మండలంలోని మల్లారెడ్డి పల్లె , ఎర్ర పల్లి, బ్రాహ్మణపల్లి, గ్రామాలలో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందువల్ల సదరు మూడు గ్రామాలకు బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సత్యానికి ప్రతిరూపం "సైన్స్"

**అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన శస్త్ర చికిత్స ఎంత ముఖ్యమో,**

**అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రభావం అంతే ముఖ్యము.**

**చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి స్వరూప రెడ్డి**

**శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు,**

**అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయి.**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య**

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్ష స్థానిక విశ్వ భారతి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ సైన్సు సత్యానికి ప్రతిరూపమని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, సంస్కరణ వాదాన్ని, శాస్త్రీయ పరిశీలన పెంపొందించడం ప్రతి పౌరుని విధి అని చెప్పిన భారత రాజ్యాంగము ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల కన్నా విశిష్టమైనది అన్నారు. 26 జిల్లాలలో 77 రెవెన్యూ డివిజన్లో 650 మండలాల్లో నాలుగు లక్షల 60 వేల మందికి పైగా విద్యార్థులు చెకుముకి పాఠశాల స్థాయి సైన్ సంబరాల్లో పాల్గొని అందులో విజేతలుగా నిలిచిన వారు మండల స్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు విద్యార్థులు శాస్త్రీయతకు హాయ్ చెప్పాలని, సూడో సైన్స్ కు నో చెప్పాలని, సైన్స్ సై చెప్పాలని, శాస్త్రీయ ప్రచార ఉద్యమానికి జై కొట్టాలని, దేశం కోసం సైన్స్ అని నినదించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించి వాటిని నిర్మూలించేందుకు, సైన్స్ పట్ల ఆశక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను బయటికి తీయడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులను చెకుముకి సైన్స్ సంబరాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాలను, ఉపాధ్యాయులను అభినందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు 37 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి చెకుముకి సంబరాలలో పాల్గొన్న 18 టీమ్ ల ఫలితాలను ప్రకటించారు. అతిధుల మధ్య చెకుముకి మండల స్థాయి ప్రశ్నాపత్రాల విడుదల చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రవేట్ పాఠశాల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కే రామిరెడ్డి విశ్వభారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి. ఆదిలక్ష్మి , సాయి చైతన్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జి రంగస్వామి రెడ్డి , బీఈడీ కాలేజీ నిర్వాహకులు జి మల్లికార్జున వివిధ పాఠశాలల ప్రతినిధులు, సాయి వోకేషనల్ రాజు పారామెడికల్ విద్యార్థులు హాజరయ్యారు. మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ కృష్ణం శెట్టి పల్లె ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కైవసం చేసుకుంది. తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ సంజీరావుపేట కైవసం చేసుకుంది. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సూర్య విద్యా నికేతన్ విద్యార్థుల కైవసం చేసుకున్నారు. జిల్లాస్థాయి సైన్స్ సంబరాలకు జిల్లా పరిషత్ హై స్కూల్ కృష్ణ శెట్టిపల్లె టీం సూర్య విద్యా నికేతన్ టీం ఎన్నికైనట్లు పరీక్ష నిర్వాహకులు డి వెంకటేశ్వర్లు ప్రకటించారు. విద్యార్థులకు పార్టిసిపేషన్ బహుమతులు, ప్రశంశాపత్రాలు, బహుమతుల రూపంలో పుస్తకాలు ప్రధానం చేశారు.

# వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చెయ్యాలనే ఉద్దేశ్యం తోనే పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి**




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

గిద్దలూరు మండలంలో సంజీవరావు పేట, ఓబులాపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్థాయి లో రైతులు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని వాటికి పరిస్కారం చూపుతూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చెయ్యాలనే ఉద్దేశ్యం తో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ సంవత్సరం రబీ సీజన్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న (విత్తనోత్పత్తి)




వేయడానికి సిద్ధంగా ఉన్నారని , రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకోవాలని సూచించారు. అగ్రిమెంట్ ఉన్నప్పుడు మాత్రమే తర్వాత ఏదైనా కారణాల వలన దిగుబడి తగ్గినా, క్రాసింగ్ సరిగా జరగకపోయినా, తెగుళ్లు ఎక్కువగా వచ్చిన, ధరలు సరిగా ఇవ్వకపోయినా వారిమీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు గ్రామ సభ అనంతరం కంది పంట క్షేత్ర పరిశీలించారు, ప్రస్తుతం పంట కళ్ళే దశలో ఉన్నది కావున మారుకా మచ్చల పురుగు గుడ్లు ఉండే అవకాశం ఉంది . వాటి నివారణకు వేపనూనె ఎకరాకు 500 మిల్లి మరియు క్లోర్ పైరిఫోస్ 50 శాతం ఈ సి 250 మిల్లి ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శంకరమ్మ, మధు శంకర్ రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ సెంటర్లో కోటి సంతకాల సేకరణ



**పెద్దదోర్నాల పెన్ పవర్ నవంబర్ 4**

ఎర్రగొండపాలెం శాసనసభ్యులు సూచన మేరకు మంగళవారం పట్టణంలో మార్కెట్ యార్డ్ సెంటర్.పెట్రోల్ బంక్. వడ్డే కాలనీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా లో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న చల్లా వెంకట్ రెడ్డి,యెదుల పేరారెడ్డి,అరకల నాగేంద్రారెడ్డి, చల్లా నాగరాజు, అరకల నారాయణరెడ్డి, చల్లా దీపక్ రెడ్డి,వీర్ల రవి, చల్లా వీరనారాయణ మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కబడ్డీ టీం కి జెట్.పి బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు ఎన్నిక




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 4**

కబడి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు ఆరుగురు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు.ఒంగోలు లో డాక్టర్ ఆనంద్ మినీ స్టేడియం వేదికగా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అండర్ 14 బాలుర సెలక్షన్స్ నిర్వహించారు.ఈ సెలక్షన్ లో జిల్లా పరిషత్ బాలురు విద్యార్థులు ఆరుగురు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఎంపికైన విద్యార్థులు డేవిడ్, అభి, విష్ణువర్ధన్, నాగరాజు, జస్వంత్ నాయక్, భానుతేజ లను వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్యామలదేవి పి. దామోదర్ రెడ్డి కె. ఓబులేసు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు వై.సైమన్, స్టాఫ్ ట్రెజరర్ జి.యల్.రమేష్ తదితర ఉపాధ్యాయులు,సిబ్బందికి పలువురు అభినందించారు. ఎంపికైనటువంటి విద్యార్థులు ఈనెల 7,8,9 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

# మానవత సంస్థ సేవలు ఎంతో ప్రశంసనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్**



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 4**

పొదిలి మానవత సేవా సంస్థ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు ఆయన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని రాఘవేంద్ర ఉన్నత పాఠశాల ను తనిఖీ జరిపారు. ఆ సమయంలో పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు గురించి అవగాహన కార్యక్రమం జరుగుతుండటం పట్ల ఆయన మెచ్చుకున్నారు. నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని డి ఈ ఓ కిరణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అలాగే పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమాజాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు చక్కగా ఉన్నాయని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, ఉప్పల పాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో అంబవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సి.ఎస్.పురం, నవంబర్ 4**

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. పాఠశాల విద్యార్థులు సిద్దిక్, సంతోష్, గిరీష్ పోటీలో అత్యుత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మాట్లాడుతూ మా విద్యార్థులు ప్రారంభం నుంచే సైన్స్ పట్ల ప్రత్యేక ఆసక్తి చూపేవారని, ప్రయోగశాలలో ఎక్కువ సమయం గడుపుతూ నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించుకున్నారని , విద్యార్థుల కృషి ఫలితమే ఈ విజయమని తెలిపారు. విజేతలుగా నిలిచిన ఈ ముగ్గురు విద్యార్థులు సి.ఎస్.పురం మండలం తరపున ఒంగోలులో వచ్చేవారం జరగబోయే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రథమ స్థానంలో విజేతలుగా కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు సందర్భంగా మంగళవారం విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు అభినందిస్తూ ఆశీర్వదించారు.

# తప్పు చేస్తే శిక్ష అనుభవించ తప్పదు

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీం షరీఫ్**






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 4**

తెలిసి చేసిన తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం జిల్లా జైలులో ఖైదీలతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అనే పద్ధతిలో న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అవసరమున్న ప్రతి ఒక్క ఖైదీ వినియోగించుకోవాలని తద్వారగా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. అదే విధంగా విచారణలో ఉన్న ఖైదీలు కేవలం నేరం ఆరోపించబడిన వారేనని, న్యాయస్థానాలలో శిక్షలు ఖరారు అయ్యేవరకు వారు నేరస్తులు కారని తెలిపారు. జిల్లా జైల్లోని స్టోర్ రూమును, వంటశాలను న్యాయమూర్తి పరిశీలించారు. జైలు శాఖ వారు ఖైదీలకు అందించే పదార్థాలలో నాణ్యత పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూనే పూర్తిగా అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. వీర రాఘవులు, జైలర్ మజ్జి అప్పలనాయుడు, డిప్యూటీ జైలర్ యలమందారావు, జైలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలకు స్వస్తి పలికి విజ్ఞాన శాస్త్ర ప్రపంచంలో ముందుకు సాగాలి

**కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**

**కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలు.**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**

విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రజలందరూ మూఢనమ్మకాలకు స్వస్తి పలికి విజ్ఞాన శాస్త్ర ప్రపంచంలో పయనించాలని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం పేర్కొన్నారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక విద్యాశాఖ సహకారంతో చెకుముకి మండల స్థాయి సైన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూపాచారి అధ్యక్షత వహించగా, కొమరోలు మండల శాఖ అధికారులు వెంకటేశ్వర్లు , వెంకటరత్నం కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య ,మండల కార్యదర్శి బొర్ర ఈశ్వర్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ , భవిష్యత్తు తరాలకు నేటి విద్యార్థులే పునాదులని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రజలందరూ మూఢనమ్మకాలకు స్వస్తి పలికి విజ్ఞాన శాస్త్ర ప్రపంచంలో ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా టాలెంట్ టెస్ట్ పోటీలలో పాల్గొని తమలో దాగి సృజనాత్మకతను బహిర్గతం చేయాలన్నారు .తద్వారా విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా మేధావులుగా అభివృద్ధి చెందగలరని పేర్కొన్నారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నిరంతరం విజ్ఞాన అన్వేషణలో ఉండాలని, మన చుట్టూ జరుగుతున్న పరిణామాలు అన్నింటిని గమనిస్తూ ఉండాలి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేసి విజ్ఞాన శాస్త్రం వైపు మళ్లించాలని కోరారు .జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి విశ్వరూప చారి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. సమయం ఎంతో విలువైందని అలాంటి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ గొప్ప శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ,అందువల్ల విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలు



నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రశ్నపత్రాలను ముఖ్య అతిథులు విడుదల చేశారు. అనంతరం ఫలితాలను వెల్లడించగా ప్రభుత్వ పాఠశాలల నుంచి కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి విద్యార్థుల జట్టు,ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎస్బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులజట్టు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి విశ్వరూప చారి ప్రకటించి విజేతలను అభినందించారు .ఆ కార్యక్రమంలో విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, మండల కార్యదర్శి బొర్రా ఈశ్వర కుమార్, కోశాధికారి ఎం సత్యం తోపాటు పలు పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి లో నిర్వహించిన పోటీలకు హాజరైన విద్యార్థులందరికీ జిల్లా కార్యదర్శి విశ్వరూప చారి, మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, కార్యదర్శి బొర్రా ఈశ్వర్ కుమార్ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. జిల్లాస్థాయిలోను రాష్ట్రస్థాయిలోనూ విజేతలుగా నిలిచి కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు.

# నగరం ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టండి - సిపిఎం డిమాండ్

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 04**

నగర సుందరీకరణ పేరుతో కోట్లాది అమృత్2 నిధులతో కాంట్రాక్టర్లకు జేబులు నింపే ప్రక్రియను పక్కనబెట్టి ఒంగోలు నగర ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని,మొంథా తుఫాన్ బాధితులందరికీ సాయం అందించాలని; సిపిఎం డిమాండ్ చేసింది. మంగళవారం నాడు స్థానిక సుందరయ్య భవన్ లో ఆపార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు,నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, తంబి శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్ తో కలసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల నగరం మొత్తం కకావికలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెల్లడించిన తుఫాన్ నష్టం వివరాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అధికారుల నివేదిక ప్రకారం పోతురాజు కాలువ పరివాహక ప్రాంతం, నల్లవాగు ఇరువైపులా 15 డివిజన్ల పరిధిలో 54కాలనీల్లో 25% ప్రజలు అనగా 50నుంచి 60వేల మంది ముంపుకు గురైనట్లు, ప్రతి కుటుంబం నిత్యావసర వస్తువులు, గృహోపకారణాలు, విద్యార్థుల బుక్స్, వంటివి పోగొట్టుకుని సగటున రూ, 10 వేల వరకు నష్టపోయారని తెలిపారు.అయితే జిల్లా వ్యాప్తంగా; కేవలం 9,051 కుటుంబాలకు మాత్రమే నష్టం నమోదు చేయడం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. కంటితుడుపు ఎన్యుమరేషన్ చేపట్టి పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని పరిగణలోకి తీసుకుని అంచనా




వేయడం తగదన్నారు. నగరం లో సమగ్ర సర్వేచేపట్టి ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు,రూ 10 వేలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. తుఫాన్ బాధితుల పక్షాన బుధవారం ఉదయం ఆర్ డిఒ కార్యాలయం వద్ద సామూహిక రాయబారం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలిస్తుంది కార్యక్రమం

**వలెటివాటిపాలెం, పెన్ పవర్ నవంబర్**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సద్విని చేసుకోవాలని ఏఓ కెవి శేషారెడ్డి అన్నారు. మంగళవారం చిన్న అమ్మపాలెం గ్రామ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సాగులో ఉన్న వారి పంటను సంధర్శించి తగు సూచనలు చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంటలలో చీడ పీడలు నివారణకు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు. యూరియా వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు తగు చూచనలు చేశారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగుమందులను వినియోగించరాదన్నారు. ఇలా వాడటం వల్ల తెగుళ్లు అధికమై దిగుబడి తక్కువ అవుతుందని అలాగే పెట్టుబడి అధికమై లాభాలు తగ్గుతాయని అన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంపొందించి ఆరోగ్యకరమైన




పంటలను పెంచాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడటం వల్ల కలిగే నష్టాలుగురించి వివరించారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంపొందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ ఏఓ మధు, లింగసముద్రం ఏఓ దుర్గ , ఐ సి ఆర్ పి సిబ్బంది శివకుమారి, సుశీల వ్యవసాయ సిబ్బంది రఘువీర్ మరియు హరికృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలు ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులు

**ప్రథమ ,ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు.**

**విజేతలను అభినందించిన, ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల యాజమాన్యం.**




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటి ప్రథమ ద్వితీయ విజేతలుగా నిలిచారు. జన విజ్ఞాన వేదిక సైన్ సంబరాలను పురస్కరించుకొని గత నెలలో పాఠశాల స్థాయి పోటీలు నిర్వహించారు, మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించగా కొమరోలు లోని ఎస్బిఎన్ ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులు ఎం ఛాయా, పీ చరణ్ ,ఏ భావన బృంద జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే అదే పాఠశాలకు చెందిన ఎం సాత్విక్ ,ఎం హనుమ సుబ్రహ్మణ్యం ,కే ఇందు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది ప్రథమ స్థానంలో నిలిచిన ఎం ఛాయా , పి చరణ్ ఏ భావన బృందా జట్టు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఆ మేరకు నవంబర్ 23వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు . కాగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకుని విజయవంతంగా తిరిగి వచ్చిన విద్యార్థులను ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాల యాజమాన్యం అభినందించింది. మంగళవారం సాయంత్రం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధుగుల వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా ,ఆ పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ ,పాఠశాల ప్రిన్సిపాల్ వై రేవతి ,ఎస్ఎల్వి సొసైటీ చైర్మన్ బంధుగుల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలలో ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచి ,జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కరస్పాండెంట్ నారాయణమ్మ, ప్రిన్సిపాల్ రేవతి, ఎస్ ఎల్ వి సొసైటీ చైర్మన్ వెంకట రెడ్డి, అభినందించారు. జిల్లా స్థాయి పోటీలలో కూడా తమ సత్తా చాటి విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు మంచి పేరు ప్రేక్షకులు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు అందించి శుభాకాంక్షలు తెలిపారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు,బోధనే నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 4**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మొద్దు తిరుపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని నల్లగొండ గ్రామంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు సూచన మేరకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా గ్రామంలో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేబోయిన శ్రీధర్, దేశవత్ గన్నా నాయక్,కళావత్ మహేష్ నాయక్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇటీవల వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన చోరీ పై ఆరా తీసిన కృష్ణ కిషోర్ రెడ్డి

**శ్రీవారికి ప్రత్యేక పూజలు**

**టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయను టిడిపి నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి సందర్శించారు. ఆలయంలో ఇటీవల దొంగలు పడి స్వామివారి వెండి ఆభరణాలను దోచుకెళ్లారు ఈవిషయంపై కృష్ణ కిషోర్ రెడ్డి , అర్బన్ సీఐ సురేష్ తో మాట్లాడి ఆరాతీశారు. చోరీ జరిగిన తీరునుపరిశీలించి . ఆలయనిర్వహకులకు తగిన సూచనలు చేశారు. త్వరితగతిన చోరీ కేసు నిగ్గు తేల్చాలని సీఐని కోరారు. అనంతరం ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొంగలించిన స్వామి వారి వెండినగలను త్వరితగతిన రికవరీ చేయాలన్నారు. వారితో పాటు పట్టణ తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# రబీసీజన్ లి రైతులకు సూచనలు సలహాలు.





**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 4**

మండలంలో ముప్పాళ్ళ సింగరబొట్ల పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో మళ్ళీ రైతులకు సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరు వుతారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో రైతులకు శనగ విత్తనాలు 25శాతం రాయితీతో క్వింటాల్ రూ.5850.00 (రైతు కట్టవలసినది)చొప్పున కాగ్ 2 జెజి 11 అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించినచో మీ గ్రామాలలో పంపిణీ చేస్తామని తెలియజేసారు. అలాగే రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, అలాగే డి ఏ పి అన్ని రకాలు ఒకటేనని , అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయి అని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు. ముప్పాళ్ళ గ్రామంలో వేసిన వరి పంట సాగును పరిశీలించి ఆకు చుట్టు పురుగు ఆశించింది దీని నివారణకు ఒక ఎకరానికి క్లోరోపైరిఫోస్ 500 మి.లీ లేదా అసెఫేట్ 300 గ్రాములు లేదా కార్టప్ హైడ్రోక్లోరిడ్ 400 గ్రాములు 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచునని తెలిపారు. ముప్పాళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మన్నం రమణయ్య మాట్లాడుతూ ముప్పాళ్ళ పరిధిలోని అన్ని గ్రామాలకు రాబోయే రోజుల్లో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ గ్రామ వ్యవసాయ సహాయకులు వి. రాకేష్ కుమార్ రెడ్డి పశు వైద్య సహాయకులు షేక్. ఖాదర్ వలి, సింగరబొట్ల పాలెం పంచాయతీ కార్యదర్శి కె.గీత,గ్రామ వ్యవసాయ సహాయకులు కె.చంద్రిక మరియు రెండు గ్రామాల పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పుణ్యక్షేత్ర దర్శనాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసం సందర్భంగా పుణ్యక్షేత్ర దర్శనాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ సూచనల మేరకు మండల కేంద్రంలోని సి ఎస్ పురం బస్టాండు, అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణం, అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మంగళవారం ఆర్టీసీ అధికారి సుబ్బారావు, సి ఎస్ పురం ఆర్టీసీ పాయింట్ కంట్రోలర్ యాళ్ళ నారాయణ మాలధారణ స్వాములకు, ప్రజలకు పర్యటన పత్రికలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట వంటి పుణ్యక్షేత్రాలకు దర్శన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు రూ.2,000 చార్జీలతో ఈ పుణ్యక్షేత్రాల పర్యటనలో పాల్గొనవచ్చని వివరించారు. కనిగిరి నుండి నవంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు, అలాగే 15వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రత్యేక బస్సులు బయలు దేరనున్నాయని తెలిపారు. భక్తులందరూ ఈ దివ్యావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రాంబాబు,సలీంలను సన్మానించిన వైసీపీ సోషల్ మీడియా



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 4**

వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ఆయనను, పట్టణ అధ్యక్షులు సలీం లను సోషల్ మీడియా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు వెన్న శివకృష్ణ రెడ్డి, మార్కాపురం టౌన్ ప్రెసిడెంట్ మెహమ్మద్ రఫీ, వైస్ ప్రెసిడెంట్ షేక్ అయూబ్ అలీ, జాయింట్ సెక్రటరీ అయూబ్, కరీముల్లా,తోకల ఆవులయ్య యాదవ్ ,సింగారెడ్డి శివప్రసాద్ రెడ్డి, రవి చంద్ర, పార్టీ నాయకులు పాలుగున్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మన్నేపల్లి కార్తీక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం పట్టణానికి చెందిన సంగిశెట్టి వెంకట రత్నం కుమారుడు శ్రీనాథ్ వివాహ ఆహ్వాన పత్రికను మంగళవారం కనిగిరి అమరావతి గ్రౌండ్ తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మండల తెలుగు యువత నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని వివాహ వేడుకలకు ఆహ్వానించారు. వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో సంగిశెట్టి శ్రీనాథ్, హాజరత్ ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ముందస్తు చర్యలు

**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 4**

మండలంలోని చెన్నిపాడు గ్రామ శివారులోని శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణం చుట్టూ ఎస్సై కె అనూక్ ముందస్తు చర్యలలో భాగంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న పాలేరు వాగులో నీరు ఎక్కువ లోతు ఉన్న కారణంగా లోతట్టు ప్రదేశాలను గుర్తించి సదరు ప్రదేశంలోకి భక్తులను వెళ్లకుండా బారికెడ్లను నిర్మించి లోతట్టు ప్రాంతాల వద్ద పోలీస్ సిబ్బందిని రెవెన్యూ సిబ్బందిని నియమించారు. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు నిర్ణయించిన సురక్షిత ప్రదేశాల వద్ద భక్తులు స్నాన ఘట్టాలు చేసే విధంగా మహిళా పోలీసులను సిబ్బందిని నియమించారు. మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అవుట్ పోస్టు పోలీసు వారిని కూడా నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అధికశాతం యూరియా వినియోగంతో రైతులకు అనర్థమే

### చిమిడితిపాడు, పోట్లూరులలో పొలం పిలుస్తోంది





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04:**

రైతులు మోతాదుకు మించి యూరియాను వినియోగించడం వలన పంట దిగుబడి తగ్గడంతో పాటు, నేల స్వభావం కూడా దెబ్బతింటుందని, అవసరం మేరకే సరియైన మోతాదులో యూరియాను ఉపయోగించాలని ఎం.ఏ.ఓ రవి కుమార్ తెలిపారు. మండలంలోని చిమిడితిపాడు, పోట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పంటలకు అధిక మోతాదులో యురియా వలన కలిగే నస్టాలను గురించి ఏవో రవికుమార్ మాట్లాడుతూ సాధారణంగా రైతులు పంటకు సిఫార్సు చేసిన దానికంటే అధిక మోతాదులో ఎరువులు అందిస్తే, పంట దిగుబడి అధికంగా ఉంటుందని భావించి, అనవసరంగా అధిక ఎరువులు పొలంలో వేస్తే తీవ్ర నష్టం ఎదుర్కోవలసి వస్తుందని వ్యవసాయ క్షేత్ర నిపుణులు తెలిపియున్నారన్నారు. మొక్కల పెరుగుదల కోసం చాలామంది రైతులు అధిక మోతాదులో యూరియాను ఉపయోగిస్తుంటారు. యూరియా అంటే నత్రజని కలిగిన ఒక ఎరువు. అమ్మోనియా, కార్బన్ డయాక్సైడ్ నుండి యూరియా తయారవుతుందన్నారు. ఇందులో నత్రజని శాతం చాలా ఎక్కువగా ఉంటుందని, పంటలకు నత్రజని చాలా అవసరం అని, సరైన మోతాదులో ఉపయోగిస్తే పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఒకవేళ మోతాదుకు మించి యూరియాను ఉపయోగిస్తే కలిగే నష్టాలు ఆయన రైతులకు వివరించారు. మోతాదుకు మించి యూరియాను ఉపయోగిస్తే నేల సారవంతం తగ్గిపోతుందని, నేలలో సేంద్రియ పదార్థం తగ్గుతుందన్నారు. మొక్కకు కావలసిన పోషకాల సమతుల్యత దెబ్బతింటుందని అంతే కాకుండా నేలలో సూక్ష్మ పోషక లోపాలు అధికం అవుతాయన్నారు. మోతాదుకు మించి యూరియా వెయ్యడం వల్ల పంట ఏపుగా పెరిగి చీడపీడల ఉధృతి అధికం అయ్యే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాలు నైట్రేట్ నత్రజనితో కలుషితం అయ్యి, సూక్ష్మజీవుల సంఖ్య భారీగా తగ్గిపోతుందన్నారు. యూరియాలో ఆమ్ల స్వభావం ఎక్కువ. కాబట్టి ఎక్కువగా యూరియా వాడితే నేలలు ఆమ్లా నేలలుగా మారే ప్రమాదం ఉందని, ఒక్క మాటలో చెప్పాలంటే మోతాదుకు మించి యూరియాను పొలంలో వేస్తే నేల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని, పంట నాణ్యత కూడా బాగా తగ్గుతుందన్నారు. కాబట్టి సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించాలన్నారు. యూరియా ధర తక్కువ కాబట్టి అధిక మోతాదులో ఉపయోగిస్తే అధిక దిగుబడి వస్తుంది అని అనుకోవడం పొరపాటని అన్నారు. తదనంతరం రెండు రైతు సేవా కేంద్రాల పరిదిలోని రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిమిడితిపాడు గ్రామ సర్పంచ్, గ్రామ ఉద్యాన సహాయకులు వెంకట్రావ్ , ఝాన్సీ మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్రశ్న పత్రాలను మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి , జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్, మండల ప్రధాన కార్యదర్శి జె. వెంకట్రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం విడుదల చేశారు.మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక కేజీబీవీ విద్యార్థినీలు పోటీలలో పాల్గొన్నారు. ఈ టెస్ట్ లో అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్. సిద్ధిక్, వి. సంతోష్, పి.వి. గిరీష్ తమ ప్రతిభతో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు. శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, పెద్దరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానం పొందాయి.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆర్వెపల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి మాల్యాద్రి స్టీల్ నీళ్ల బాటిళ్లు పంపిణీ చేయగా, స్థానిక ఆదిత్య రెస్టారెంట్ యజమాని భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయులు, నిర్వాహకులు సమష్టిగా కృషి చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# తాగి డ్రైవింగ్ చేస్తే తాట తీస్తాం




**పీసీపల్లి పెన్ పవర్ నవంబర్ 4**



వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవిస్తే తాట తీస్తామని ఎస్సై జి. కోటయ్య అన్నారు. మంగళవారం పెద అలవలపాడు గ్రామంలో వాహనాలు తనిఖీ చేసి పలు వాహనాలకు జరిమానాలు విధించినట్లు చెప్పారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు . ప్రైవేట్ బస్సులు, లారీలు ,ట్రాక్టర్లు, మరియు ఇతర హెవీ వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించి ఇన్సూరెన్స్ లేని వాహనాలకు నిబంధనలు పాటించని వాహనాలకు అధిక మొత్తంలో జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహణానికి అనుమతులతో కూడిన పత్రాలు ,డ్రైవర్ కు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు ప్రవర్తిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నూతన టిడిపి కార్యాలయ పనులు పరిశీలించిన టిడిపి నాయకులు

### ఆరవ తేదీన కార్యాలయాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం లో ఏర్పాటు చేయనున్న నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయ పనులను మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు బొబ్బూరి రమేష్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనుల పురోగతిని అంచనా వేసి, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరవ తేదీన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులమీదుగా టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించ నున్నట్లు తెలిపారు. మండలంలోని పట్టణ కార్యవర్గ సభ్యులు, 23 గ్రామ పంచాయతీల టిడిపి కమిటీ సభ్యులు, జిల్లా-రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, మండల క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిశీలించిన వారిలో మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుల్ల మహబూబ్ బాషా, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తోట చిన్న, ఇండ్ల శ్రీనివాసులు, ధనెంకుల నాగరాజు, చావా వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులూ.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**

విద్యార్థులు మంచి అలవాట్లు, క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు క్రీడల్లో పాల్గొని సృజనాత్మక ప్రతిభను వెలికితీయాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నగదు బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరులకు నివాళిగా వారి త్యాగాలను యువతకు పరిచయం చేయడానికి నిర్వహిస్తున్న ప్రేరణాత్మక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలు ముఖ్యమైన భాగమని అన్నారు. ఈ వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతంగా రాసారని విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, డి.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీగిరిలో కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

– బుధవారం ఉదయం 9–30 లకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం

– సాయంత్రం 6–30 లకు కార్తీక దీపోత్సవం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 04**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలు మంగళ వారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యం లో పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అగ్ని ప్రతిష్ఠ, కుంభ నివేదనం, ఉక్త హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు.

**బుధ వారం జరుగు కార్యక్రమ వివరాలు.:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 5 వ తేదీ బుధవారం ఉదయం 7.30 గంటలకు కుంభ పూజ, పూర్ణాహుతి, 9.30 నిమిషాలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు కార్తీక దీపోత్సవం జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించండి

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతకు పార్టీ కమిటీలలో అవకాశం కల్పించేలా జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖ , మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తానని , అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , జమ్ములమూడి ప్రవీణ్ కుమార్, సంద్రపాటి సాగర్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని కలిగి ఉండాలి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 4**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని రెడ్డి మహిళా కళాశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పరీక్షకు చెందిన ప్రశ్నాపత్రాన్ని వేమన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపరెడ్డి భారతమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతమ్మ మాట్లాడుతూ సైన్స్ ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారి మేధస్సుకు పదును పెట్టవచ్చన్నారు. ఈ సందర్భంగా శ్రీ రెడ్డి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రావి గాయత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పాఠ్యాంశాలలోని సందేహాలను ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకొని పట్టు సాధించాలన్నారు. జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి గుండాల ముక్తేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో శాస్త్రవేత్తల వలె నూతన వస్తువులను ఆవిష్కరించే దిశగా ప్రతీ విద్యార్థి తయారు కావాలన్నారు. జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని ప్రదర్శించాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు ఎండి బాబు, ఏనుగుల శివ, మండ్ల రామాంజనేయులు, కే మల్లికార్జున, టీ నాగేశ్వరరావు, వై చలమయ్య, యస్ సాయికృష్ణ, వై కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# బిఎస్ఎన్ఎల్ రూములను స్వాధీనం చేసుకున్న అధికారులు









**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్దనున్న బిఎస్ఎన్ఎల్ రూములను బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులు పోలీసుల సహాయంతో రూములను ఖాళీ చేయించి స్వాధీనపరుచుకున్నారు. చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారు. అడ్వాన్స్ గా లక్షల ఇచ్చామని ఒక్కసారిగా ఖాళీ చేయించడంతో ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు సీఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో భారీగా మోహరించారు. బిఎస్ఎన్ఎల్ అధికారులు అగ్రిమెంట్లో లేని విధంగా సెట్ బాక్స్ లో అక్రమంగా రూములు నిర్మించారని గత ఆరు నెలల నుండి నోటీసులు పంపిస్తున్న రూములు ఖాళీ చేయలేదని తెలిపారు. అంతేకాక అగ్రిమెంట్లో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 10 శాతం అద్దె పెంచే విధంగా ఉందని అయితే సరిగా అద్దె చెల్లించలేదని దీంతో రూములు ఖాళీ చేయాలని నోటీసులు పంపిస్తున్న ఖాళీ చేయలేదని అన్నారు. దీంతో టెండర్ రద్దు చేశామని బిఎస్ఎన్ఎల్ తెలిపారు. దీంతో మున్సిపాలిటీ అధికారులు బిఎస్ఎన్ఎల్ అధికారులు సమన్వయంతో పోలీసు బందోబస్తుతో మంగళవారం రూములు ఖాళీ చేయించి వాటిని స్వాధీన పరుచుకున్నారు. దీంతో మెయింటినెన్స్ దారుడు షేక్ రఫీ రూములు ఎలా ఖాళీ చేయిస్తారని మున్సిపాలిటీ అధికారులకు పోలీసులకు ఏమి సంబంధం అని వాగ్వాదానికి దిగాడు. రూములు ఖాళీ చేయించేవారు పెనాల్టీ ఎందుకు కట్టించుకున్నారని రఫీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయితే బిఎస్ఎన్ఎల్ అధికారులు మాత్రం ఇప్పటివరకు రూములు వినియోగించుకున్నారు కాబట్టి దానికి పెనాల్టీ కట్టించుకున్నామని చెబుతున్నారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే రూములు స్వాధీన పరుచుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని ఎవరిని వదిలిపెట్టనని అన్నారు. అసలు మీరు లీజు దారుడు కాదని మీకు ఎలాంటి సంబంధం లేదని సిఐ అన్నారు. కోర్టుకు వెళ్లి తీర్పు మీకు అనుకూలంగా వస్తే రూములు మీరు వినియోగించుకోవచ్చని రఫీకి సీఐ తెలిపారు.

# ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### ధ్రువపత్రాలకు అనుగుణంగా బస్సులో సీటింగ్ ఉండాలి -ఆర్టీవో టీవీఎన్ లక్ష్మి





**కందుకూరు పెన్ పవర్,నవంబర్ 4**

ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి లక్ష్మీ అన్నారు.ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ టూరిస్ట్ బస్సుల యాజమాన్యులకు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీవో టీవీయన్ లక్ష్మి మాట్లాడుతూ టూరిస్ట్ బస్సు యజమాన్యులకు ఉద్దేశించి ప్రతి వాహనముకు సంబంధిచి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రములో ఉన్నవిధముగా సీటింగ్ ఉండవలెనని అదేవిధంగా ఫైర్ సిలిండర్ చెల్లుబాటు ఉండే విధంగా ఉండవలెనని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వెంటనే తీయుటకు వీలుగా ఉండే విధంగా చూసుకోవలెనని, వాహన యాజమాన్యం గాని బస్సు డ్రైవర్ గాని బస్సు బయలుదేరునప్పుడు ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం సంబవిచినప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ యొక్క ఉపయోగం గురించి హ్యామర్ వాడుక యొక్క విధానం గురించి ప్రతి ఒక్క ప్రయాణికునికి తెలియచేయడం యాజమాన్యం వారి భాధ్యత ఎంతో ముఖ్యమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల స్కూల్ కాలేజీ బస్సుల యజమాన్యులకు స్కూల్ కాలేజీ పిల్లల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన సూచనలు సలహాలు అందజేశారు. అందులో భాగంగా ప్రతి స్కూల్ బస్సు కి ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండవలెను అది పనిచేస్తుందా లేదని రోజు తనిఖీ చేయవలెను. అధిక వేగం పోకుండా వేగము నియంత్రించే పరికరము కలిగి ఉండవలెను అని అన్నారు. బండిని ఎక్కడైనా పార్కింగ్ చేసినప్పుడు హ్యాండ్ బ్రేక్ వేసి ఉండవలెను . ఒక అటెండర్ కలిగి ఉండవలెను ,బండికి సంబంధించిన పత్రములు బస్ లోనే ఉంచుకోవాలని. అగ్నిమాపక పరికరములు రెండు ఫస్ట్ ఎయిడ్ కిట్ కలిగి ఉండవలెను. 01/04/2019 ఆ నెల రిజిస్టర్ అయిన మోడల్ గళ్ళ స్కూల్ బస్సుకు ఫైర్ డిటెక్టర్ అలారం సిస్టం ఇంజన్ దగ్గర కలిగి ఉండవలెను. ఏదైనా మంట గాని పొగకాని వచ్చినచో మీటర్ బోర్డు నందున్న అలారం మోగును దానివలన డ్రైవరు జాగ్రత్త చర్యలు తీసుకొని ఎలాంటి ప్రమాదము జరగదు. 01/10/2020 ఆ నెల రిజిస్టర్ అయిన బండికి ఇంజన్ దగ్గర ఇంజన్ యొక్క క్యాబిన్ దగ్గర అనగా ఫైర్ డిటెక్టర్ సిస్టం సప్రెషన్ సిస్టం కలిగి ఉండవలెను ఈ యొక్క సిస్టం వలన ఆ యొక్క ఇంజన్ దగ్గర పొగ కానీ మంట గాని వచ్చినచో ఆటోమేటిగ్గా ఆ ఇంజన్ దగ్గర ఉన్న పైపు లైనులో ఉన్న నాజల్స్ యొక్క మంటని వాటర్ ద్వారా గాని గ్యాస్ గాని స్ప్రే చేసి ఆ యొక్క మంటను చుట్టుపక్కల కి వ్యాపించకుండా ఆ యొక్క ప్రమాదాన్ని నివారించుతుంది. 01/10/2023 ఆ నెల రిజిస్ట్రేషన్ అయిన బస్సుకు ఇంజిన్ యొక్క క్యాబిన్ బస్సు యొక్క కంపార్ట్మెంట్ లోపల ఫైర్ డిటెక్షన్ అలారము సప్రెషన్ సిస్టం కలిగి ఉండవలెను అని అన్నారు. ఆ యొక్క సిస్టం ఉన్నందువలన ఆ యొక్క బస్సులో గాని మరి ఇంజన్ దగ్గర గాని కంపార్ట్మెంట్ లో ఎలాంటి మంటలు గానీ పొగ గాని వ్యాపించినచో తక్షణమే అది ఆ యొక్క మంటలను గాని పొగ గాని నించరించుతుంది ఎలాంటి ప్రమాదం జరగదు అని అన్నారు.01/04 2019 నుండి రిజిస్ట్రేషన్ అయిన వెహికల్స్ స్కూల్ కాలేజీ బస్సులు యజమాన్యులకు పైన తెలియపరిచిన మోడల్ బస్సులు ఉన్నచో ఆ యొక్క నిబంధనలను పాటించవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ అనిల్ కుమార్ , ఏ ఓ కే శివ ప్రసాద్, క్లర్క్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు వైద్య విద్య ను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు





**కందుకూరు పెన్ పవర్,నవంబర్4**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దళితులంటే చులకన భావంతో చూస్తుందని వారికి రాజ్యాంగం కల్పించిన ఉచిత విద్య వైద్యాన్ని ప్రైవేటు పరం చేసి పేదలను వైద్య విద్యకు దూరం చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. పేదలను దళితులను చదువులకు దూరం చేయుట ద్వారా ఎస్సీలను సామాజికంగా అనుచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల ఆరోగ్యం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో తీసుకువచ్చి పేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యాన్ని అందుబాటులో తీసుకురాటానికి చేస్తే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేయొద్దని ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నియోజకవర్గంలో సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణ ఆపి వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమానికి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఇంచార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సేకరిస్తున్న సంతకాలను గవర్నర్కు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, యరమాల నాగభూషణం, పల్నాటి చెన్నయ్య,నన్నం పోతురాజు, పులి రమేష్, వెలిచెర్ల ధనకోటి, వెలిచెర్ల చంద్రశేఖర్, బిల్లా రమణయ్య,ఉచ్చులూరి రవీంద్ర, బద్దిపూడి జయరావు, తాటిపర్తి రమేష్,చనమాల కోటేశ్వరరావు, యారమాల రాజా, గౌడపేరు ఆనందరావు, ఇర్మియ, ప్రసన్న కుమార్, దేవరకొండ ఆదిలక్ష్మి, తుళ్లూరి ఆదిలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష నేపథ్యంలోనే బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ మూత

### బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్,నవంబర్ 4**

రాజకీయ కక్షల నేపథ్యంలోనే బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ బలవంతంగా మూసివేసారని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో ఖండించారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ కి తీవ్ర అన్యాయం జరుగుతోంది అని అన్నారు. రెండేళ్ల నుంచి కాంప్లెక్స్ లో పదిమంది షాపులు నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు అని అన్నారు. అయితే ఉన్నట్టుండి మంగళవారం మున్సిపల్ అధికారులు, పోలీసులను భారీగా మోహరించి బలవంతంగా షాపులను ఖాళీ చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంప్లెక్స్ ను ఖాళీ చేయించడం వల్ల ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయి అని అన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని మధుసూదన్ యాదవ్ అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు అంతులేకుండా పోతుంది అని అన్నారు. మా పార్టీ ముస్లిం నాయకుడైన రఫీని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టడానికి అధికార పార్టీ ఎమ్మెల్యే పన్నిన కుట్రగా అర్థమవుతోంది అని అన్నారు. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తూ, నిరంతరం పోరాటం చేసే రఫీని టార్గెట్ చేసి, ఆర్థికంగా మానసికంగా దెబ్బతీయడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు అని అన్నారు. ఈ వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రఫీకి అండగా ఉంటుంది అని అన్నారు. అవసరమైతే రఫీ పక్షాన పోరాడడానికి సిద్ధంగా ఉన్నాము అని తెలిపారు. న్యాయాన్యాయాలు పరిశీలించి ముందుకు పోవాలే తప్ప, అధికార పార్టీ చెప్పినట్లు నడుచుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని అధికారులను హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

## కందుకూరు సింగరాయకొండకు రేపటి నుండి నైట్ సర్వీస్ బస్సు ప్రారంభం

**కందుకూరు పెన్ పవర్,నవంబర్ 4:**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కందుకూరు నుండి సింగరాయకొండకు గతంలో ఉన్న నైట్ సర్వీస్ బస్ తిరిగి ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ బస్ రాత్రి 9 గంటల నుండి సింగరాయకొండ కందుకూరుకు, సింగరాయకొండలో నిలిచే రైల్వే టైమింగ్స్ ప్రకారం నడపబడును అని తెలిపారు. కావున కందుకూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# తిమ్మాపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 4**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని మాజీ సర్పంచ్ బొగ్గరపు రమేష్ వాణిజ్య విభాగ మండల అధ్యక్షులు రావిక్రింది రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం,తిమ్మాపురం లో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న , వైఎస్ఆర్ సీపీ నాయకులు మండ్ల వెంకట సుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మండ్ల రమణయ్య, వీరిశెట్టి కాశయ్య, మండ్ల రాములు, గ్రామ యూత్ అధ్యక్షులు.దమం వెంకటేశ్వర్లు, వార్డు నెంబర్ పూర్ణాకంటి మార్గ్ వీరిశెట్టి గోవిందు. మామిళ్ళ నాగేశ్వరావు. ఎం. కాశి రావు నల్లబోతుల వెంకీ. శీను వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి పోస్టర్ ఆవిష్కరణ




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 04**
ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ నిధి పోస్టర్ ను ఆవిష్కరించారు. స్త్రీ నిధి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక సబలీకరణకు ప్రభుత్వం చేపట్టిన పథకాల వివరాలు ప్రజలకు చేరేలా ఈ పోస్టర్ రూపకల్పన చేయబడింది. మహిళల స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ఎస్) అభివృద్ధి, స్వావలంబన, సామాజిక పురోగతిని లక్ష్యంగా ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయనున్నట్లు కలెక్టర్ రాజబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్త్రీ నిధి ద్వారా మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా వారి కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ (డి ఆర్ డి ఎ) టి. నారాయణ, స్త్రీ నిధి డీజీఎం ఏ. ఉమామహేశ్వరరావు, ఎస్ ఎన్ ఎ జి.యం.ఎం.ఉదయ్ కుమార్, డిపిఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెడీమిక్స్ టిప్పర్ బోల్తా డ్రైవర్ కి స్వల్ప గాయాలు -తప్పిన భారీ ప్రమాదం



**సి ఎస్ పురం , పెన్ పవర్ నవంబర్4**
మండలంలోని ఉప్పలపాడు స్టేజి వద్ద మంగళవారం ఫార్చునర్ కారును తప్పించబోయి రెడీమిక్స్ కంకర టిప్పర్ బోల్తా పడిన సంఘటన జరిగింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రోడ్డు సంబంధించిన రెడీమిస్ కంకర టిప్పర్ సిఎస్పురం నుండికంకర మిక్సర్ క్రషర్ తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలోని ఉప్పలపాడు స్టేజి దగ్గర ఎదురుగా అతివేగంగా వస్తున్న రాంగ్ రూట్లో ఫార్చునర్ కారు తప్పించబోయి రెడీ మిక్సర్ ట్రిప్పర్ బోల్తా పడింది దీంతో టిప్పర్ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు టిప్పర్ డ్రైవర్ చాకచక్యంగా పెద్ద ప్రమాదం తప్పినట్టు అయింది వెంటనే సంబంధిత కంపెనీ వాళ్ళు పెద్ద క్రేన్లు సహాయంతో టిప్పర్ ను పక్కకు తీశారు.

## డిజిటల్ లావాదేవీల్లో ఇంటి పన్నులు చెల్లించాలి

### - జిల్లా కలెక్టర్ పి. రాజబాబు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 04**
ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పోస్టరును మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ఆవిష్కరించారు. ఇంటి పన్ను చెల్లింపు విధానంలో పారదర్శకత, వేగం, కచ్చితత్వాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. స్థానిక సంస్థల్లో పారదర్శకతను పెంచేందుకు అమలు చేస్తున్న ఈ విధానాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## 6-7 న ఒంగోలు ఎం పి మాగుంట పర్యటన



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 04**
ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 06, 07 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మాగుంట కార్యాలయ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు.

06 వ తేదీ: ఉదయం 08.00 ఒంగోలులో యం.పి. తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 10.00 ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని, 11.30 ఒంగోలులో యం.పి. కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 06.30 సా" ఒంగోలులో కేశవస్వామిపేటలోని శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో జరుగు పవిత్రోత్సవాలలో పాల్గొంటారని, 07.30 ఒంగోలులో యం పి. కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

07వ తేదీ : ఉ. గం 08.00 లకు ఒంగోలులో యం.పి. కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 10.30 ఒంగోలులో సంతపేటలోని ఆచార్య రంగా భవనంలో జరుగు ఆచార్య రంగా 125 వ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారని, 11.00 ఒంగోలులో ప్రకాశం భవనంలోని పి. జి. ఆర్ ఎస్. సమావేశ మందిరంలో జరుగు ప్రకాశం జిల్లా సమీక్షా మండలి (డి.ఆర్.సి) సమావేశంలో పాల్గొంటారని, 02.00 ఒంగోలులో యం పి. కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 07.00 – ఒంగోలులో మినీ స్టేడియంలో ఈ.టీ.వి., స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సంయుక్తంగా నిర్వహించు కార్తీక దీపోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

## స్వదేశీకి ప్రాధాన్యం - ప్రతి ఇంట స్వదేశీ నినాదంతో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కొండిశెట్టి వెంకటరమణయ్య




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 4**
రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో ప్రభాస్ యోజన అభియాన్ ప్రముఖ్, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య పర్యటించారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించి, పార్టీ బలోపేతం దిశగా చర్చించారు. అనంతరం పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలను సందర్శించి, వ్యాపార యజమానులకు స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు. "ప్రతి ఇంట స్వదేశీ" నినాదంతో కరపత్రాలను పంపిణీ చేసి, గోడలకు స్టిక్కర్లు అతికించారు.ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇటీవల 395 వస్తువులపై జీఎస్టీ పన్నులు తగ్గించడం ద్వారా మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు ఊరట నిచ్చిందని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు 11 ఏళ్లుగా అవినీతి రహిత పరిపాలన అందిస్తున్న మోదీ 140 కోట్ల భారతీయుల మనసులు గెలుచుకున్నారని అన్నారు మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించి పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలను ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఇండ్ల సత్యం, మండల బిజెపి నాయకులు సాదు వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, పెనుమాల చెన్నయ్య, బత్తుల రమేష్, మన్నేపల్లి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా స్వయం సమృద్ధి భారత్ కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 4**
పొదిలిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వయం సమృద్ధి భారత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు హోనం ఆశారావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి లు మాట్లాడుతూ ఇంటింటా స్వదేశీ వస్తు అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ ద్వారా మన శత్రువులను కోల్పోలేని దెబ్బతీసి దేశాన్ని కాపాడిన విధంగానే భారతీయులందరూ స్వదేశీ పరిజ్ఞానంతో భారత ఉత్పత్తులనే వినియోగించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచాలని కోరారు. అప్పుడే భారతదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందని వారు సూచించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో స్వదేశీ వస్తువుల వినియోగం పట్ల ప్రతిజ్ఞ జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మువ్వల పార్థసారథి, నాయకులు రాయపాటి అజయ్, సయ్యద్ ఖాదర్ భాష, ఆర్ నాగేంద్ర, ఎన్ నాగేశ్వరరావు, షేక్ రఫీ, ఎస్.కె. భాష తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## 7న డిఆర్సి సమావేశం

### - పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలి
### - కలెక్టర్ పి.రాజాబాబు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 04**
జిల్లా సమీక్ష కమిటీ (డిఆర్సి) సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈనెల ఏడో తేదీన డిఆర్సి సమావేశం ఉన్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తయారు చేయడంపై చర్చించారు. జిల్లాలో ఇటీవలి తుఫాన్ ప్రభావం, వివిధ రంగాలలో నష్టం, వాటి అంచనాల రూపకల్పన, తదితర అంశాలపై పూర్తిస్థాయి సమాచారంతో సమావేశానికి సిద్ధం కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

## నిబంధనలు పాటించకుంటే బస్సులు సీజే

### ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**
కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులో అన్నీ కూడా మోటార్ వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని నిబంధనలు పాటించకుంటే ఆ బస్సులు సీట్ చేయబడతాయని ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నందు మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్ట్ క్యారియర్ బస్సులు తప్పనిసరిగా ఫైర్ అలారం, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వద్ద ఎటువంటి సీట్లు కానీ బెత్తులు కానీ ఉండరాదని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులను తనిఖీలు చేయడం జరుగుతుందని ఉదయం 7:30 గంటల నుండి 9 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు వాహనాలు తనిఖీ చేయబడతాయని తెలిపారు. వాహనానికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు వాహనంలో ఉండాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రతి మోటార్ వాహన తనిఖీ అధికారి బస్సులను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీ చందన ఎంవి ఐలు కిరణ్ ప్రభాకర్, సురేంద్ర ప్రసాద్, ఏఎంవిఐలు ఎంవిఐలు జయప్రకాష్,ధర్మేంద్ర ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మార్కాపురంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్




**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ నవంబర్ 4**
మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రైవర్లను సీఐ సుబ్బారావు హెచ్చరించారు. మంగళవారం మార్కాపురం లో కంభం బస్టాండు, కోమటికుంట , దరిమడుగు బ్రిడ్జి, హైవే పై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు వాహనాలను వారు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.వాహనం నడిపేటప్పుడు సిగ్నల్‌ను అతిక్రమించవొద్దన్నారు. రోడ్డుపై పార్కింగ్ చేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్సులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో పట్టణ, రూరల్, ట్రాఫిక్ ఎస్ఐ లు సైదుబాబు, అంకమరావు, హారూన్ ,వారి సిబ్బంది పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.

# దిక్కుతోచని స్థితిలో గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ పరిశ్రమలు

## –రాయల్టీ వసూలు కాంట్రాక్టు సంస్థ నిబంధనలతో అదనపు భారం

## –ఆర్థికంగా చితికిపోతున్నామని పారిశ్రామికవేత్తల ఆవేదన

**అద్దంకి, పెన్ పవర్,నవంబర్ 04**

గ్రానైట్ ఫ్యాక్టరీల పరిస్థితి మరింత దయనియంగా మారింది. వైసీపీ పాలనలో విద్యుత్ రాయితీలు లేక నానా కష్టాలు పడి పరిశ్రమలు నడిపిస్తున్నారు . కూటమి ప్రభుత్వంలో కొంత ఊరట లభించిందనుకుంటే తాజాగా తీసుకున్న నిర్ణయం పరిశ్రమ యజమాన్యంలకు శరఘాతంమైంది. పరిశ్రమలు మూసి వేసే పరిస్థితి వచ్చిందని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ పాలిషింగ్ ప్యాక్టరీల లో దాదాపు 90 వేల మంది పనిచేస్తున్నారు. వారికి పని కరువైపోతుందని వారు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్లాబ్ విధానంలో 30 శాతం రాయల్టీ చెల్లించాలి అని ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో చెల్లిస్తున్న 27 వేల రూపాయలకు మరో ఎనిమిది వేల రూపాయలు అదనంగా చెల్లించాలి. ఇదే సమయంలో మరో పిడుగు వీరినెత్తనపడింది. ఏ ఎమ్ ఆర్ అనే ప్రైవేట్ ఏజెన్సీ రాయల్టీ వసూల్ కాంట్రాక్టు దక్కించుకుంది. ఏ ఎమ్ ఆర్ సంస్థ వేస్తున్న అదనపు భారాలతో ఆర్థికంగా చితికిపోతున్నమని గ్రానైట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏ ఎమ్ ఆర్ సంస్థ రాయల్టీ వసూలు కోసం అడుగడుగునా చెక్ పోస్ట్ పెట్టింది. పాలిషింగ్ యూనిట్ కు వచ్చే ముడి రాళ్లే కాకుండా పరిశ్రమల నుంచి బయటకు వెళ్లే కంకరకు కూడా రాయల్టీ వసూలు చేస్తుంది. అదనపు భారాలతో పరిశ్రమలు నడిపించలేక పోతున్నామంటూ యజమానుల్లో భయాందోళన మొదలైంది. ఈ కారణంతో కొన్ని రోజులుగా బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లోని గురిజేపల్లి, యుటి, వేమవరం, సంతమాగులూరు ప్రాంతంలో



ఉన్నటువంటి పాలిషింగ్ యూనిట్ యజమానులు రోడ్డున పడ్డారు. బాపట్ల, పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతం అయిన సంతమాగులూరు మండలం లోని గురిజెపల్లి సమీపంలో వున్న యూటీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధానం వల్ల పరిశ్రమలు, క్వారీలు నడపలెమంటున్నారు. దీని మీద కూటమి ప్రభుత్వం స్పందించి తమ బాధలను పరిష్కరించి గ్రానైట్ పరిశ్రమలు, కార్మికుల కష్టాలను పరిష్కరించి కోరారు. ఈ ఆందోళనలో సంతమాగులూరు, గురిజేపల్లి, భీమవరం గ్రానైట్ పరిశ్రమల యజమానులు క్వారీ యజమానులు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి!

**పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను కోరిన సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 04**

చిలకలూరిపేట: ప్రపంచవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాలలో భారతదేశంలో 10 శాతం పైగా జరుగుతున్నాయని, దేశంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజను ఈరోజు స్వగృహంలో కలిసి సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్ కోరారు. చేవెళ్లలో కంకర టిప్పర్, ఆర్టీసీ బస్సును ప్రమాదం కారణంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం పాలవటం విచారకరమని అన్నారు. గత మాసంలో కర్నూల్లో బస్సు దహనం దుర్ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయారని, మొదటి జరిగిన ప్రమాదాన్ని గుర్తించలేకపోవడం వలన మరో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కమిటీలో ప్రమాదాల నియంత్రణ కోసం పోరాటం చేసే వారిని భాగస్వాములు చేయాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కఠినంగా నియంత్రించాలని, మితిమీరిన వేగంతో రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న టిప్పర్ల పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నా, త్రిబుల్ రైడింగును నియంత్రించ లేకపోతున్నారని అన్నారు. డ్రైవర్లకు తగిన విశ్రాంతి, పనివేళల్లో నియంత్రణ, పరిశీలన లేకపోవడం ఈ ప్రమాదాలకు కారణమని కనుక ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కృష్ణ తేజను కోరారు.

# వాకింగ్ ట్రాక్ నూతన జిమ్ పరికరాల కొనుగోలుకు బిల్డర్ పులివర్తి శేషగిరిరావు, ప్రధాన్ హాస్పిటల్స్ సంయుక్త విరాళం 6లక్షలు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 04**

నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతూ, ఎంతో ఉపయుక్తంగా ఉండే కార్యక్రమాలకు సంస్థలు, వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. కొరిటెపాడులోని వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి, నూతన జిమ్ పరికరాల కొనుగోలుకు మంగళవారం గుంటూరుకి చెందిన బిల్డర్, ప్రముఖ నిర్మాణ సంస్థ వెంకటేష్ కన్స్ట్రక్షన్స్ అధినేత పులివర్తి శేషగిరిరావు, ప్రధాన్ హాస్పిటల్స్ సంయుక్తంగా విరాళం అందించారు. మేయర్ రవీంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా కొరిటపాడు వాకింగ్ ట్రాక్ ప్రెసిడెంట్ కన్నసాని బాజీకి ఆరు లక్షల రూపాయల చెక్ ను శేషగిరిరావు అందచేసారు. ట్రాక్ అభివృద్ధిలో ప్రశంసనీయమైన పాత్ర పోషించారని శేషగిరిరావును కమిషనర్ ప్రశంసించారు. నగర పాలక సంస్థ ద్వారా కోటి రూపాయలతో ఇప్పటికే ట్రాక్ అభివృద్ధి చేశామని, దాతలు సహకారించి మరిన్ని ట్రాకుల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. ప్రముఖ హోమియో వైద్య నిపుణులు కోటపాటి నాగేశ్వరావు, ట్రాక్ సెక్రటరీ బెజవాడ శివరామకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇమడాబత్తిని కోటేశ్వరరావు, అన్నం గంగాధర్, గల్లా గురుపాదం, రవీంద్ర, సత్యనారాయణ, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# వంకాయలపాడు గ్రామ శివారులో కోతముక్క ఆటపై పోలీసుల దాడి..

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 04 :**

ఎడ్లపాడు : మండలంలోని వంకాయలపాడు గ్రామ శివారులో నిన్న రాత్రి కోతముక్క ఆట జరుగుతుందనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు.రాత్రి 12:30 గంటల సమయంలో జరిగిన ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పోలీసులు పట్టుకున్నారు.వారి వద్ద నుండి నగదు 15,300 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. రాత్రి సమయంలో బందోబస్తు విధుల్లో పోలీసులు ఉన్నప్పుడు చట్టవిరుద్ధ కార్యకలాపాలు సాగుతాయని గుర్తించి, ఇలాంటి సంఘటనలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.ఈ సందర్భంగా ఎస్ఐ టి.శివరామకృష్ణ మాట్లాడుతూ, జూదం, కోతముక్క, కోడి పందేలు వంటి అక్రమ కార్యక్రమాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



# కారంపూడి వీరుల ఉత్సవాలను అధికారులు, ప్రజప్రతినిధులు, నాయకులు, ఆచారవంతుల సమన్వయంతో విజయవంతం చేయాలి

**గురజాలలో జరిగిన పల్నాటి ఉత్సవాల సమీక్షా సమావేశంలో ఆర్డీఓ వి. మురళీకృష్ణ**



**కారంపూడి, పెన్ పవర్ నవంబర్ 04**

కారంపూడి వీరుల ఉత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆచారవంతుల సమన్వయంతో వీరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి వి. మురళికృష్ణ అన్నారు. మంగళవారం గురజాలలోని ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన పల్నాటి వీరుల ఉత్సవాల ఏర్పాటు పై అధికారులు, ప్రజాప్రతినిధులతో జరిగిన సమీక్షా సమావేశం ఆర్డిఓ వి. మురళికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ మురళికృష్ణ మాట్లాడుతూ ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు జరిగే కారంపూడి వీరుల ఉత్సవాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అలాగే ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా చూడాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా అయన సూచించారు. అలాగే పోలీసువారు ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం



కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వీరుల ఉత్సవాలకు వచ్చే భక్తులందరికీ సౌకర్యలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆర్డిఓ అధికారులను కోరారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అంటువ్యాధులు ప్రాబలకుండా పంచాయతీ, హెల్త్ శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శ్రీ సిమెంట్స్, శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం పల్నాటి ఉత్సవాలలో భాగస్వామ్యమై అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆర్డిఓ వారిని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో గురజాల ఇంచార్జి డిఎస్పి వెంకటరమణ, కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, కారంపూడి సిఐ టివి. శ్రీనివాసరావు, ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడిఓ కాసిన్య నాయక్, పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్,పల్నాడు విరచారపీఠం నిర్వాహకులు బొగ్గవరపు. విజయ్ కుమార్, మండలలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కారంపూడి, పేటసన్నేగండ్ల గ్రామాల, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, శ్రీ సిమెంట్స్, శ్రీ చక్ర సిమెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండ గిరిప్రదక్షిణ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం

**నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 04**

పల్నాడు జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండ గిరిప్రదక్షిణ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం. నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేర తుఫాన్ కారణంగా దెబ్బతిన్న కోటప్పకొండ గిరిప్రదక్షిణ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. తుఫాన్ కారణంగా బయటపడిన రాళ్లు భక్తులు, పాదాచారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.గిరిప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించి, బయటపడిన రాళ్లను తొలగించి, రోడ్డును రోలర్‌తో వైబ్రేట్ చేయించి శుభ్రపరిచే పనులు నిర్వహించారు. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా గిరిప్రదక్షిణ చేయగలిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ మహిళా శక్తిని విశ్వవ్యాప్తం చేసిన మహిళా క్రికెటర్లు - ఆళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్ 4,**

ఈ విజయం వివిధ రంగాల్లోని మహిళలకు స్ఫూర్తిదాయకం మిథాలి రాజ్ , గోస్వామి లాంటి సీనియర్ ఆటగాళ్ళ త్యాగ ఫలితమే ఈ విశ్వ విజయం గుంటూరులో వేడుకలు నిర్వహించిన కూటమి నేతలు ఎన్నో అవమానాలు , మరెన్నో కష్టాలు , అవహేళనలు , వివక్ష , గుండె పగిలే అపజయాలు అన్నింటినీ తట్టుకొని దేశం మొత్తం గర్వించేలా , భారతీయ స్త్రీ శక్తిని విశ్వవ్యాప్తం చేసిన భారతీయ మహిళా క్రికెటర్లకు యావత్ భారతదేశం అభినందనలు తెలియచేస్తుందని జిల్లా జనసేన అధికార పార్టీ ఆళ్ళ హరి అన్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ లో ఘనవిజయం సాధించిన సందర్భంగా మంగళవారం రామనామ క్షేత్రం వద్దనున్న భారతమాత విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ , స్వీట్లు పంచిపెట్టారు. భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఈ విజయం రాత్రికి రాత్రే సాధించిన విజయం కాదన్నారు. శాంతా రంగస్వామి తరం నుంచి మిథాలీ రాజ్ , ఝలక్ గోస్వామి లాంటి మేటి ఆటగాళ్లు అందించిన స్ఫూర్తితోనే ఈ విశ్వ విజయం సాధ్యమైందన్నారు. 2005 , 2017 సంవత్సరాల్లో అంచుల దాకా వచ్చిన విజయం చేజారినా ఆ ఓటముల నుంచి ఎంతో నేర్చుకొని ముందుకు సాగారన్నారు. భారత మహిళా క్రికెట్ జట్టులోని ప్రతీ ఒక్కరిదీ ఒక సాహసయాత్ర అన్నారు. జట్టులోని ప్రతీ ఒక్కరు విజయంలో భాగస్వామ్యులయ్యారని ప్రశంసించారు. ఈ విజయం వివిధ రంగాల్లో ఉన్న మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపుతుందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో వీరమహిళలు రామిశెట్టి ధరణి , సరోజినీ , బీజేపీ మహిళ నాయకురాలు జూపూడి భవాని , గోపు సాంబశివరావు, జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా , బొడ్డుపల్లి రాధా కృష్ణ , టీడీపీ 18 వ డివిజన్ అధ్యక్షులు ఉల్లి గోపాల్ , బుజ్జి పాల్గొన్నారు.



# పీఎం సూర్యఘర్ పథకం

**ప్రతి నియోజకవర్గానికి 10,000 సౌర విద్యుత్ కనెక్షన్లు**

**జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 04**



పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 10,000 సౌర విద్యుత్ కనెక్షన్లు అందించాలన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా గృహాలకు శాశ్వతంగా లాభాలు కలుగుతాయని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో సౌర విద్యుత్ ప్రయోజనాలను వివరిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారి, నోడల్ అధికారులు మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవుడి సేవ చేశాను... ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండాస్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివాసుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయంకట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయంచేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడిగుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు.నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు. వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసుపెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించిభక్తులకు పంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపోయారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను.గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను. దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా?తిట్టానా? నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారో పెట్టుకోండి" అని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్‌హరి ముకుంద పండా అన్నారు.యానికి ఎంతో చరిత్రతిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. కొన్ని గంటల పాటు క్యూలైన్లలో నిలబడినా తనివితీరా స్వామివారి దర్శనం కలగకపోవచ్చు. స్వామివారిని కనులారా
దర్శించుకోవడానికి మళ్లీ మళ్లీ వెళ్లే భక్తులు కూడా ఉంటారు.ఏపీలోని పలాసకు చెందిన హరిముకుంద పండా పన్నెండేళ్ల క్రితం తిరుమలకు వెళ్లారు. స్వామివారి దర్శనం సంతృప్తికరంగా జరగలేదని బాధపడ్డారు. దీంతోఆయన కుటుంబం తిరుమల లాంటి ఆలయాన్నే పలాసలో నిర్మించాలని సంకల్పించింది. ఏడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించగా, 2023లో పూర్తయింది. ఇవాళ అదే కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం విషాదకరం.ముకుంద పండాకు ఇప్పుడు 97 ఏళ్లు దాటాయి. హిందువులందరిలాగే ఆయనకు కూడా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే విపరీతమైన భక్తి. ఒకరోజు స్వామిని దర్శించుకోవటానికి తిరుపతి వెళ్లారు.స్వామి వారిని దర్శించుకునే సమయంలో ఆలయ సిబ్బంది ఆయనకు ఇబ్బంది కలిగించారు.స్వామిని తనివితీరా దర్శించుకోనివ్వకుండా పక్కకు నెట్టేశారు. దాంతో వెంటనే అక్కడి నుంచి ముకుంద పండా పలాసావచ్చేశారు. తీవ్ర మనోవేదనకు గురయ్యారు.తల్లి ఇచ్చిన సూచనతో.. మహోన్నతమైన కార్యం..తన స్వామిని కళ్లారా చూడలేకపోయానని మదనపడ్డారు. అదే విషయాన్ని తన తల్లికి చెప్పారు. వెంటనే తన తల్లి పలాసాలోనే అటువంటి ఆలయాన్ని నిర్మించమని చెప్పిందట. అదే తడవుగా ముకుంద పండా ఆలయపనులు ప్రారంభించారు.అందుకు పలాసా నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 12 ఎకరాలు భూమిని వాడారు. ఐదేళ్లలో ఆలయాన్ని నిర్మించారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎలా ఉంటుందో అదేవిధంగా కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఆలయాన్ని నిర్మించారు.కొన్ని విషయాలు మనిషిని ఎంతవరకైనా తీసుకెళ్తాయో, అనుకున్నది సాధించేలా చేస్తాయో ముకుంద పండా ద్వారా అందరికి మరోసారి తెలిసింది. 97 ఏళ్లవయసులో కూడా తానే గుడి పనులు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముకుంద పండా ఒడిశా రాజ కుటుంబానికి చెందిన వారు. ఆయన తల్లి నిత్యం అమ్మవారి ఉపాసన చేస్తూ తమ ఇంటికి వచ్చిన వారికి
దానధర్మాలు చేస్తూ ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు.నిత్యం దైవ ధ్యాన నిమగ్నులై ఉంటారు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు హరిముకుంద పండా. ఆయనే పగలనక, రాత్రనక ఐదేళ్లు కష్టపడి ఎవరి దగ్గరా ఒక్కరూపాయి కూడా ఆశించకుండా కొన్ని కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణాన్ని నిర్విరామంగా కొనసాగించారు. ఈ ఆలయ నిర్మాణానికి ఏ ఇంజనీర్ సహాయం కూడా తీసుకోలేదు.తన తల్లి విష్ణుప్రియ వాస్తు శాస్త్రంలోప్రజ్ఞురాలు కావడంతో ఎక్కడ ఏ ఆలయ నిర్మాణం చేయాలి? ఏ విగ్రహం పెట్టాలి? శిల్పాలు ఏ విధంగా ఉండాలి? అనే వాటిలో తల్లి ఆదేశం ప్రకారం ముకుంద నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శిల్పకళకు ప్రాధాన్యంఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు జైపూర్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తెప్పించి ప్రతిష్ఠించారు.

## బైకు ను ఢీ కొన్న ప్రైవేటు బస్సు బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** లింగపాలెం మండలం జూబిలి నగర్ గ్రామ శివారులో భారతి ట్రావెల్స్ ప్రవేట్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుంచి బస్సు హైదరాబాద్ బయలుదేరింది. ధర్మాజీగూడెం మరియులింగపాలెం గ్రామాలలో 15 మంది ప్రయాణికులు ఎక్కినట్టు సమాచారం. బస్సు లింగపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాపు దగ్గరలో ఒక బైక్ ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోతున్న సమయంలో జూబిలి నగర్ గ్రామ శివారుటర్నింగ్ వద్ద బోల్తా పడింది. 15 మంది ప్రయాణికులలో ఒక వ్యక్తి బస్సు కిందే వుండిపోయాడు. మిగతావారిని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిస్థితి కూడావిషమంగా వుంది.

## రామయ్యకు వెండి గజవాహనం వితరణ

**భద్రాద్రి కొత్తగూడెంపెన్ పవర్:** : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి హైద్రాబాద్ కు చెందిన ఎన్నారై శంకర్ నారాయణ,రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 31 కేజీల వెండితో తయారుచేసిన 40 లక్షల రూపాయల విలువ గల వెండి గజ వాహనంను ఆలయ ఈఓ దామోదర్ రావు చేతులమీదుగా ఆలయానికి అందచేసారు. దాతలు 2022 లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కు చెల్లించుకునే విధంగా మొక్కుకున్నమొక్కుకున్న వారు ఈరోజు ఆ గజవాహనాన్ని ఆలయానికి అందచేసారు.ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఉపయోగించే విధముగా ఈ గజ వాహనం ను ఆలయ అర్చకులు ఉపయోగించనున్నారు.

## వరంగల్ భారీ వర్షం

**వరంగల్: పెన్ పవర్:** నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఈదురు గాలులతో కూడిన వాన కురుస్తోంది. నగరవ్యాప్తంగా సుమారు 30 నిమిషాల నుంచి వర్షం కురుస్తుంది. రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏనుమముల వ్యవసాయ మార్కెట్లో పత్తి, మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి.

## బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారోచ్

**నల్గోండ:హైదరాబాద్ పెన్ పవర్:** అడుక్కునే బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారు. ఇప్పుడు స్కానర్లు పెట్టుకొని.. దానం చేయండి బాబూ అంటున్నారు. ఈ దృశ్యం మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై చోటు చేసుకుంది. బిచ్చం అడిగితే అందరూ చిల్లర లేవు.. ఫోన్ పే, గూగుల్ పే ఉంది" అని చెప్తున్నారని ఒక బిచ్చగాడు ఫోన్ పే స్కానర్ పట్టుకొని అడుక్కుంటున్నాడు.

## నల్గొండలో అకాల వర్షం... అందోళను అన్నదాతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో అకాల వర్షం కురుస్తోంది. దాంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. వరి, పత్తి పంట మళ్ళీ తడుస్తుండటంతో.. రైతుల బాధ వర్ణనాతీతం. సకాలంలో ధాన్యం కొనుగోలుచేయడంలో అధికార యంత్రాంగం వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పలు ఐకేపీ, పీయేసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికే మెంథా తుఫాన్ ఎఫెక్టుతో ఇబ్బందులు పడ్డ రైతులను.. ప్రస్తుత వర్షాలు మరింత భయపెడుతున్నాయి. వలిగొండ, బీబీనగర్,పోచంపల్లి, బోనగిరి మండలాల్లో ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## జగన్ పర్యటన నేపథ్యంలో చెకోపోస్టుల ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు గూడూరు మండలంలోని రామరాజుపాలెం గ్రామానికి పర్యటనకు రానుండగా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. రామరాజు పాలెం వెళ్ళే మార్గం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అటుగా వెళ్ళే వారిని నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు.
కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్ప.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది. అది అంతిమంగా ఆ పార్టీకే నష్టం.

# అప్పులతో సాగేదెలా...




**విజయవాడ, నవంబర్ 4 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్ధతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

## వరల్డ్ కప్ గెలిపించినా జట్టులో నో ప్లేస్: ICC టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్‌కు దక్కని చోటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నో ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ భారత మహిళల క్రికెట్ జట్టుకు వన్డే వరల్డ్ కప్ అందించిన టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్?కు ఒకింత నిరాశ ఎదురైంది. ఐసీసీ ప్రకటించిన ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్?కు చోటు దక్కలేదు. భారత్?ను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్?ను టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఐసీసీ ఎంపిక చేయలేదు. కాగా, ఈ మెగా టోర్నీలో హర్మన్ అంచనాల మేర రాణించలేదు.

సెమీస్‌లో బలమైన ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై భారీ లక్ష్య ఛేదనలో కెప్టెన్ ఇన్నింగ్స్ (89) తప్పా.. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు హర్మన్. వరల్డ్ కప్?లో వరుసగా మూడు మ్యాచుల ఓటమి పాలుకావడంతో ఇండియా సెమీస్?కు వెళ్లడం క్లిష్టంగా మారింది. దీంతో హర్మన్ కెప్టెన్సీపైన విమర్శలు వచ్చాయి. కానీ చివరకు ఇండియాను టోర్నీ విజేతగా నిలిపి విమర్శల చేత ప్రశంసలు అందుకుంది టీమిండియా కెప్టెన్. కాగా, ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీని ఐసీసీ మంగళవారం (నవంబర్ 4) ప్రకటించింది. ఐసీసీ ప్రకటించిన ఈ జట్టులో టోర్నీ విజేత భారత్ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న స్టార్ ప్లేయర్స్ స్మృతి మందనా, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ భారత్ నుంచి ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్డ్ ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీ కెప్టెన్?గా ఎంపికైంది. ఐసీసీ జట్టులో ఇండియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల నుంచి ముగ్గురి చొప్పున ఎంపికయ్యారు. పాకిస్తాన్, ఇంగ్లాండ్ టీముల నుంచి ఒక్కొక్కరికి చోటు దక్కింది. 12వ ప్లేయర్?గా ఇంగ్లాండ్ క్రీడాకారిణి నాట్ స్కైవర్ బ్రంట్ సెలెక్ట్ అయ్యింది. కాగా, స్వదేశంలో జరిగిన ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్?లో భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను మట్టికరిపించి.. తొలి ఐసీసీ వరల్డ్ కప్ కలను సాకారం చేసుకున్నారు ఇండియా అమ్మాయిలు.

**ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 జట్టు:**

స్మృతి మంధాన (భారత్), లారా వోల్వార్ట్ (సి) (దక్షిణాఫ్రికా), జెమిమా రోడ్రిగ్స్ (భారత్), మారిజానే కాప్ (దక్షిణాఫ్రికా), ఆష్లీ గార్డనర్ (ఆస్ట్రేలియా), దీప్తి శర్మ (భారత్), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా), నాడిన్ డి క్లర్క్ (దక్షిణాఫ్రికా), సిద్రా నవాజ్ (%ఔఖ%) (పాకిస్తాన్), అలనా కింగ్ (ఆస్ట్రేలియా), సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లాండ్), 12వ ప్లేయర్ నాట్ స్కైవర్ బ్రంట్ (ఇంగ్లండ్)

## అభిషేక్ శర్మ సంగతి మా పేసర్లు చూసుకుంటారు: ఆసీస్ స్పిన్నర్ కునెమన్




టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, అయితే అతడిని కట్టడి చేసే సత్తా తమ పేసర్లకు ఉందని ఆస్ట్రేలియా స్పిన్నర్ మ్యాట్ కునెమన్ ధీమా వ్యక్తం చేశాడు. గురువారం గోల్డ్ కోస్ట్ స్టేడియంలో ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 జరగనుంది. ఈ నేపథ్యంలో, కునెమన్ మీడియాతో మాట్లాడాడు. అభిషేక్‌ను 'సీరియస్ టాలెంట్'గా అభివర్ణించిన కునెమన్, అతడి వికెట్‌ను త్వరగా తీయడం తమకు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డాడు.

"మా పేసర్లు జేవియర్ బార్ట్‌లెట్ లేదా బెన్ డ్వార్షుయిస్ తొలి రెండు ఓవర్లలోనే అతని వికెట్ తీస్తారని ఆశిస్తున్నా. అతను అద్భుతమైన ప్రతిభావంతుడు. మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడతాడు. అతడిని త్వరగా ఔట్ చేస్తేనే మేం మ్యాచ్‌పై పట్టు సాధించగలం" అని కునెమన్ వివరించాడు. భారత బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించాలంటే ఆరంభంలోనే వికెట్లు తీయడం ముఖ్యమని అన్నాడు.

గోల్డ్ కోస్ట్ స్టేడియంలో టీమిండియా అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి. సొంత మైదానంలో ఆడనుండటంపై కునెమన్ సంతోషం వ్యక్తం చేశాడు. "ఇక్కడ ఆడటాన్ని నేను ఎంతో ఇష్టపడతాను. నా కుటుంబసభ్యులు, స్నేహితులను కలవడం ఆనందంగా ఉంది. ఈ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది" అని అంచనా వేశాడు.

ఈ మైదానం ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ లీగ్ కోసం నిర్మించారని, దాని ఆకారం చాలా విభిన్నంగా ఉంటుందని కునెమన్ తెలిపాడు. "ఇది చాలా విచిత్రమైన ఆకారం ఉన్న గ్రౌండ్. ఇక్కడ పరుగులు బాగా రావచ్చు, అలాగే బౌలర్లకు దెబ్బలు కూడా పడొచ్చు. కొన్ని చోట్ల బౌండరీలు పెద్దగా, మరికొన్ని చోట్ల చిన్నగా ఉంటాయి. ఈ మైదానంలో మాక్స్‌వెల్‌కు మంచి రికార్డు ఉంది. అతని సలహాలు తీసుకుంటాను" అని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ వేలంపై చర్చ జరుగుతున్నప్పటికీ, తన దృష్టి మొత్తం ఆస్ట్రేలియాకు ఆడటంపైనే ఉందని కునెమన్ స్పష్టం చేశాడు. "ఐపీఎల్‌లో ఆడాలని ఎవరికైనా ఉంటుంది. కానీ ఒక స్పిన్నర్‌గా అవకాశం దక్కించుకోవడం చాలా కష్టం. అందుకే దాని గురించి ఎక్కువగా ఆలోచించను. నా ప్రాధాన్యత ఆస్ట్రేలియాకు ఆడటానికే" అని కునెమన్ తేల్చి చెప్పాడు.

## బిగ్ బాష్ లీగ్ 2025-26 నుంచి అశ్విన్ ఔట్.. చివరి క్షణంలో ఏమైందంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** బిగ్ బాష్ లీగ్ 2025-26 ఎడిషన్ నుంచి భారత మాజీ స్పిన్నర్ అశ్విన్ తప్పుకున్నాడు. మోకాలి గాయం కారణంగా బీబీఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు ఈ మేరకు అశ్విన్ ప్రకటించాడు. బీబీఎల్ మిస్ అవుతున్నందుకు చాలా బాధగా ఉందని.. ప్రస్తుతం తన దృష్టి గాయం నుంచి కోలుకుని బలంగా తిరిగి రావడంపై ఉందని తెలిపాడు.

సిడ్నీ థండర్ యాజమాన్యం, ఆటగాళు,, అభిమానులు నాపై చూపించిన ప్రేమానురాగాలకు కృతజ్ఞుడనని పేర్కొన్నారు. సిడ్నీ యాజమాన్యం మా మొదటి సంభాషణ నుండే నన్ను క్లబ్‌లో భాగమని భావించేలా చేశారని ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే సీజన్‌లో ఆడలేకపోయినా జట్టుతో ఉండి ఆటగాళ్లు, అభిమానులను ఉత్సాహపర్చేందుకు ఆస్ట్రేలియా వెళ్లాలనుకుంటున్నానని చెప్పాడు. అశ్విన్ గాయంపై సిడ్నీ థండర్ తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ మేరకు సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అశ్విన్ మోకాలి గాయం గురించి తెలిసి సిడ్నీ థండర్‌లోని ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి చెందారని పేర్కొన్నారు. గాయం కారణంగా BBL 15 సీజన్ మొత్తానికి అశ్విన్ దూరమయ్యాడని తెలిపారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

కాగా, అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విదేశీ లీగులలో ఆడాలని అశ్విన్ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆస్ట్రేలియాలో జరిగే బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్?తో అశ్విన్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాంతో ఈ టోర్నీలో పాల్గొంటున్న హై ప్రొఫైల్ ఇండియన్ క్రికెటర్‌గా అశ్విన్ ఘనత సాధించాడు. కానీ దురదృష్టవశాత్తూ గాయం కారణంగా బీబీఎల్?లో అరంగ్రేటం చేయకుండానే గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. 2025-2026 బిగ్‌బాష్ లీగ్ సీజన్ 2025, డిసెంబర్ 14 నుంచి మొదలుకానుంది.

**బీబీఎల్ 15 సిడ్నీ థండర్ జట్టు:**

వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్) ఒల్లీ డేవిస్, లాకీ ఫెర్గూసన్ , మాథ్యూ గిల్కేస్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షాదాబ్ ఖాన్ (పాక్), సామ్ కాన్స్టాస్, నాథన్ మెక్‌ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, అడియన్ ఓ'కానర్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘ, డేవిడ్ వార్నర్.

## మాస్ ఫార్ములా జాన్వీకి వర్కౌట్ అయ్యేనా?







అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ బాలీవుడ్ కి ఎలాంటి రోల్స్ తో లాంచ్ అయిందో తెలిసిందే అక్కడి ట్రెండ్ కి తగ్గ కథలు, పాత్రలు ఎంచుకుని ప్రయాణం మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ చేసిన పాత్రలన్నీ క్లాసిక్ రోల్స్ గానే కనిపిస్తున్నాయి. తొలి సినిమా %-%ధడక్%-% లో ప్యూర్ లవ్ స్టోరీలో కనిపించింది. ప్రేమ కోసం పరితపించే గాళ్ పాత్రలో అలరించింది. ఆ తర్వాత జాన్వీ పోషించిన పాత్రలన్నీ మరింత క్లాసిక్ గా కనిపిస్తాయి. మధ్యలో %-%గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గాళ్%-% లో ఓ కొత్త తరహా పాత్రతో విమర్శకుల ప్రశంసలందుకుంది. మొత్తంగా జాన్వీ బాలీవుడ్ కెరీర్ ఇంత వరకూ చూసుకుంటే క్లాసిక్ రోల్సే హైలైట్ అవుతాయి. అయితే అందుకు భిన్నంగా సౌత్ లో అమ్మడి ప్రయాణం మొదలైందని చెప్పొచ్చు. తొలి సినిమా %-%దేవర%-% లో మాస్ గాళ్ పాత్రలో అలరించింది. తంగ పాత్రలో అమ్మడు మాస్ గా హైలైట్ అయింది. అమ్మడి ఆహార్యం, యాస భాషలు తనకే కొత్త అనుభూతిని పంచాయి. ప్రస్తుతం %-%పెద్ది%-%లో నటిస్తోంది. ఇందులో అమ్మడు మోడ్రన్ మాస్ అమ్మాయి గా కనిపించబోతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్తో జాన్వీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఓ ఐడియా వచ్చింది. అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించబోతుంది.

జాన్వీ లాంటి అందమైన అమ్మాయి ఏకంగా 50 ఏళ్లు వెనక్కి వెళ్లి మరీ అచ్చియమ్మ అనే పేరు పెట్టాడంటే? పాత్ర కూడా ఆ పేరుకు తగ్గట్టే ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా కూడా పీరియాడిక్ నేపథ్యంతో కూడుకున్నదే. చరణ్ ఊర మాస్ లుక్.. ఎంచుకున్న క్రీడా నేపథ్యం..అందులో హీరో ఆట తీరు చూస్తుంటే? పక్కా మాస్ బొమ్మగా చెప్పొచ్చు. జాన్వీ పాత్ర కూడా అలాగే ఉంటుంది. చరణ్ ప్రియురాలి పాత్రలో జాన్వీ కనిపించనుంది. చరణ్ మాస్ ఎలివేషన్ ఎలా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. ఆ పాత్రను జాన్వీ 100 శాతం మ్యాచ్ చేయాలి. ఈ విషయంలో దర్శకుడు బుచ్చిబాబు ఎగ్జిక్యూషన్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి. సుకుమార్ స్కూల్ నుంచి వచ్చిన దర్శకుడు కావడంతో? ఆ విషయంలో ఎక్కడా తగ్గడు అనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి మాస్ ఎలివేషన్ జాన్వీకి మార్కెట్ లో ఎలాంటి ఐడెంటిటీ తీసుకొస్తుందా? అన్నది చూడాలి. ఇలాంటి పాత్రతో కనెక్ట్ అయితే రెండు రకాల ఉపయోగాలున్నాయి. టాలీవుడ్ సహా కోలీవుడ్ లో కూడా అమ్మడికి అవకాశాలు సులభం అవుతాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com